మానేరు **జనత** ®

తెలుగు దినపత్రిక | ఇది జనం గొంతుక

20.2.2026 శుక్రవారం Friday | సంపుటి (Volume): 10 సంచిక (Issue) : 302 | పేజీలు : 8 Pages : 8 | వెల : 2 | Published from : Karimnagar


## జీహెచ్ఎంసీ విభజనపై రేవంత్ సర్కార్‌కు
# బండి సంజయ్ సవాల్
మంత్రుల అవినీతిపై ఆధారాలు సేకరణలో ఉన్నామని వెల్లడి



07

సమస్య ఏదైనా
జనం కోసం జనతా..
ఇదే మా ఆహ్వానం
ప్రజలు, ప్రభుత్వానికి మధ్య వారధి మీడియా
ప్రజా సమస్యలను వెలికితీసి..
వాటి పరిష్కారానికి పునాది వేసేది మీడియా
మీ సమస్య ఏదైనా మీ తరుపున నిలబడి
అటు అధికారులను గానీ,ఇటు రాజకీయ నాయకులను గానీ
నిలదీస్తూ, నిజాన్ని నిగ్గు తేలుస్తుంది జనతా..
రండి..మీ కలాన్ని కదపండి..
మీ గళాన్ని వినిపించండి.
అందరం కలిసికట్టుగా..
"జనతా"తో కలిసి ప్రజా సమస్యలపై పోరాడుదాం..!!
మొక్కవోని దీక్షతో పని చేద్దాం.. తగ్గేదేలే..!
జనం కోసం "జనతా"..
ప్రోత్సాహంతో..
సంప్రదించాల్సిన మొబైల్ నంబర్.. 7989867251
- ఎడిటర్





# మన ఆలోచనలకు అందనంతగా ఏఐ
## మానవ అభివృద్ధిలో ఏఐది కీలక భూమిక

**భారత్‌లో ఎఐ పురోభివృద్ధి చరిత్రగా నిలుస్తుంది**

**ఇండియా ఏఐ ఇంపాక్ట్ సదస్సు లో ప్రధాని మోడీ**



ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సామర్థ్యం మన ఆలోచనలకు అందనంత దూరంలో ఉందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. ఏఐ వినియోగం చట్టబద్ధంగా, పునఃసమీక్షించేలా ఉండాలని చెప్పారు. దేశ రాజధాని ఢిల్లీలో జరుగుతున్న 'ఇండియా ఏఐ ఇంపాక్ట్ సదస్సు'లో గురువారం ప్రధాని ప్రసంగించారు. మానవ అభివృద్ధిలో ఏఐ కీలక భూమిక పోషిస్తోందని ప్రధాని తెలిపారు. మేకిన్ ఇండియా, భారత ఆవిష్కరణ సామర్థ్యాన్ని ఈ సదస్సు చాటుతోందని పేర్కొన్నారు.



## డిజిటల్ రంగంలో భారత్ విప్లవాత్మక మార్పులు
### కొత్త ఆవిష్కరణలు ఆర్థిక వ్యవస్థ వృద్ధికి తోడ్పాటు

ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్‌లో టెక్ దిగ్గజాల వెల్లడి

విశాఖ మీదుగా ఐఐటి ఖరగ్‌పూర్‌కు వెళ్లేవాడిని

అదే విశాకలో ఇప్పుడు గూగుల్ సెంటర్ ఏర్పాటు చేస్తున్నాం

ఏఐ సదస్సులో గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్

డిజిటల్ రంగంలో భారత్ విప్లవాత్మక మార్పులు సాధిస్తోందని, ఏఐ కేంద్రంగా మారుతోందని పలుదేశాల ప్రతినిధులు ప్రశంసించారు. ప్రపంచంలోనే అతిపెద్ద కృత్రిమ మేధ సదస్సుకు భారత్ వేదికైంది. దిల్లీలోని భారత మండపంలో జరుగుతోన్న 'ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమిట్'లో 118 దేశాలు పాల్గొన్నాయి. గురువారం జరిగిన సదస్సు అధికారిక ప్రారంభ కార్యక్రమంలో పలువురు దేశాధినేతలు, టెక్ దిగ్గజాలు పాల్గొని కీలక ప్రసంగం చేశారు.

వివరాలు 3 లో..

## లక్ష్యాన్ని సాధించే దిశగా
# కార్యాచరణ
### సామాజిక సంక్షేమం, ఆర్థిక సాధికారత, ప్రతి పౌరుడికి న్యాయం



**స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ విజయంపై సీఎం , మంత్రులకు అభినందన**

**తెలంగాణ కాంగ్రెస్ నేతల సమావేశంపై ఎక్స్ వేదికగా ఖర్గే వెల్లడి**

**కాంగ్రెస్ అగ్రనేతలతో రెండుగంటలపాటు సిఎం, మంత్రుల భేటీ**

**మేడారం జాతర నిర్వహించినందుకు మంత్రి సీతక్కకు ప్రత్యేక అభినందనలు**

సమానత్వంతో కూడిన తెలంగాణ నిర్మాణం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, 'ప్రజల తెలంగాణ' లక్ష్యాన్ని సాధించే దిశగా కార్యాచరణను రూపొందించినట్లు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే పేర్కొన్నారు. సామాజిక సంక్షేమం, ఆర్థిక సాధికారత, ప్రతి పౌరుడికి న్యాయం అందించడం తమ ప్రధాన సంకల్పమని ఆయన వెల్లడించారు. ఢిల్లీలోని మల్లికార్జున ఖర్గే నివాసంలో తెలంగాణ కాంగ్రెస్‌కు సంబంధించిన కీలక సమీక్ష సమావేశం జరిగింది.

2

- జనతా న్యూస్





## 26 నుంచి తెలంగాణ బడ్జెట్ సమావేశాలు
తొలిరోజు గవర్నర్ ప్రసంగంతో ప్రారంభం

28న బడ్జెట్ ప్రవేశ పెట్టనున్న భట్టి

02



## చెంగిచర్లలో బాలికపై
# గ్యాంగ్‌రేప్

**నిందితుల్లో ఇద్దరు మైనర్లతో పాటు మరోవ్యక్తి**

చార్మినార్‌లో షాపింగ్‌కు వెళ్లగా బాలుడితో పరిచయం

స్కూల్‌కు వెళ్తున్నానని చెప్పి బాలుడిని కలిసిన బాలిక

కత్తితో బెదిరించి, నోట్లో మద్యం పోసి బాలికపై అఘాయిత్యం

పుప్పాలగూడలో కలకలం రేపిన సామూహిక లైంగికదాడి

ఇద్దరు నిందితుల అరెస్ట్, పరారీలో మైనర్

02

## ఆరు గ్యారెంటీలపై
# స్పష్టత ఇవ్వాలి
### ఇచ్చిన హామీ మేరకు కేటాయింపులు చేపట్టాలి

ఈ బడ్జెట్‌లో కేటాయింపులతో నిజాయితీ చాటాలి

రాబోయే బడ్జెట్‌లో హామీల అమలుకు నిధులు కేటాయించాలని డిమాండ్

ఆరు గ్యారెంటీలు సహా 95 శాతం హామీలు పెండింగ్‌లో ఉన్నాయని విమర్శ

గ్యారెంటీలకు చట్టబద్ధత కల్పించాలన్న బీఆర్ఎస్

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కేటీఆర్ బహిరంగ లేఖ



3

## ప్రజాతీర్పును కాలరాస్తున్న కాంగ్రెస్



పోస్టింగ్‌ల కోసం పోలీసుల తొొత్తు వ్యవహారాలు

క్యాతన్‌పల్లిలో బలమున్నా మంత్రి వివేక్ దుర్మార్గం

వచ్చేది బిఆర్ఎస్ ప్రభుత్వమే.. అప్పడు చూపిస్తాం

మీడియాతో హరీష్ రావు వ్యాఖ్య.. జైలులో బాల్క సుమన్‌కు పరామర్శ



## ఇంటర్ హాల్ టిక్కెట్లు విడుదల
మార్చిలో జరుగనున్న పరీక్షలకు ఏర్పాట్లు

.. వివరాలు 2లో



## గద్దర్ జ్యూరీ కమిటీలో మార్పు
స్పెషల్ అవార్డ్స్' విభాగం జ్యూరీ చైర్మన్‌గా తమ్మారెడ్డి

.. వివరాలు 2లో

# 26 నుంచి తెలంగాణ బడ్జెట్ సమావేశాలు

## తొలిరోజు గవర్నర్ ప్రసంగంతో ప్రారంభం

## 28న బడ్జెట్ ప్రవేశ పెట్టనున్న భట్టి

**హైదరాబాద్,ఫిబ్రవరి 19 :** తెలంగాణ అసెంబ్లీ బ్జడెట్ సమావేశాల తేదీ ఖరారైంది. ఈనెల 26 నుంచి శాసనసభ సమావేశాలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. మొదటి రోజు ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్రసంగించనున్నారు. మరుసటి రోజు గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ జరుగనుంది. ఫిబ్రవరి 28న అసెంబ్లీలో 2026-27 ఆర్థిక సంవత్సరానికి గాను బడ్జెట్‌ను ప్రభుత్వం ప్రవేశపెట్టనుంది. సారి సభను 10 నుంచి 15 రోజులపాటు నిర్వహించాలని ప్రభుత్వం యోచిస్తున్నట్లు తెలుస్తోంది. బడ్జెట్ రూపకల్పనపై సర్కార్ కసరత్తు ముమ్మరం చేసింది. ఇప్పటికే ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క నేతృత్వంలో శాఖల వారీగా ప్రీ బ్జడెట్ సమావేశాలను పూర్తి చేశారు. అన్ని శాఖల మంత్రులు, అధికారులతో మంత్రి భట్టి విక్రమార్క సమీక్షలు నిర్వహించారు. ఈసారి బ్జడెట్‌లో సంక్షేమం, అభివృద్ధికి పెద్దపీట వేయనున్నట్లు తెలుస్తోంది. రైతు సంక్షేమం, మహాలక్ష్మి, ఇందిరమ్మ ఇళ్లు, గృహజ్యోతి వంటి ఆరు గ్యారంటీల అమలుకు భారీగా నిధులు కేటాయించే అవకాశం ఉంది. కొత్త సంక్షేమ పథకాలు, నీటిపారుదల, మౌలిక సదుపాయాలు, పట్టణాభివృద్ధి వంటి అంశాలపైనా ప్రభుత్వం దృష్టి సారించనుంది. ఈసారి అసెంబ్లీ సమావేశాల్లో పెన్షన్ల విషయంలో కీలక నిర్ణయాన్ని ప్రకటించే అవకాశం ఉందని సమాచారం. ఇక, ఈనెల 23న సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన కేబినెట్ సమావేశం జరుగనుంది. ఈ కేబినెట్‌లో బ్జడెట్ సమావేశాలపై తుది నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది.

# కృత్రిమ మేధ ఆవిష్కరణలకు వేదికగా తెలంగాణ

## ఏఐ యూనివర్సిటీ, ఏఐ హబ్‌ల ఏర్పాటుకు బడ్జెట్ కేటాయింపులు

## ఇంపాక్ట్ సమ్మిట్ రౌండ్ టేబుల్ సమావేశంలో శ్రీధర్ బాబు

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి19 :** కృత్రిమ మేథకు సంబంధించిన నూతన ఆవిష్కరణల వేదికగా నిలుస్తున్న తెలంగాణా రాష్ట్రం అమెరికా పెట్టుబడిదారులకు అనేక అవకాశాలను కల్పిస్తోందని ఐటి, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. ప్రతిష్టాత్మక 'ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమిట్-2026' లో భాగంగా దేశ రాజధానిలో అమెరికా- ఇండియా వాజిజ్య మండలి ప్రతినిధులతో జరిగిన రౌండ్ టేబుల్ సదస్సులో ఆయన కీలకోపన్యాసం చేసారు.ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు, అత్యున్నత టెక్నాలిజి ఎకోసిస్టం రాష్ట్రంలో నూతన అవకాశాలను సృష్టించిందని శ్రీధర్ బాబు తెలిపారు. అమెరికా టెక్ దిగ్గజాలతో పబ్లిక్ ప్రేవేట్ భాగస్వామ్యాన్ని ఇప్పటికే తమ ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని చెప్పారు. ముందు చూపుతో కూడిన స్థిరమైన విధానాలు ఏఐ పరిశోధనలకు ఆలంబనగా మారాయని శ్రీధర్ బాబు వివరించారు. ప్రజా సేవలపై రియల్ టైం పర్యవేక్షణతో కృత్రిమ మేథ వినియోగాన్ని పెంచిన విషయాన్ని ఆయన వెల్లడించారు. ఆరోగ్యం, వ్యవసాయం, విద్య, పట్టణాభివృద్ధి వంటి రంగాలపై దృష్టి సారించిన ఇన్నోవేషన్ కేంద్రాలను ఏర్పాటు చేయడం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణను ౦ఎ రంగంలో అగ్రగామిగా నిలబెట్టింది.

కృత్రమ మేథ ఆవిష్కరణలకు ప్రపంచంలోనే ఒక ముఖ్య కేంద్రంగా నిలబడేలా తెలంగాణాను తీర్చుదిద్దు తున్నామని ఐటి, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రధర్ బాబు వెల్లడించారు. వేగంగా దూసుకుపోతున్న టెక్నాలజి ప్రపంచంతో పోటీ పడాలన్నదే తమ సంకల్పం అని ఆయన అన్నారు. ఏఐ యూనివర్సిటీ, ఏఐ హబ్ ల ఏర్పాటు, ప్రతిభావంతులతో కూడిన స్కిల్ ఫోర్స్ ను అందుబాటులోకి తెచ్చేందుకు త్వరలో ప్రవేశ పెట్టనున్న రాష్ట్ర బడ్జెట్ లో అత్యంత ప్రాధాన్యతనిస్తాం అని వెల్లడించారు.

# ఇంటర్ హాల్ టిక్కెట్లు విడుదల

## మార్చిలో జరుగనున్న పరీక్షలకు ఏర్పాట్లు

**హైదరాబాద్, ఫిబ్రవరి 19 :** తెలంగాణ ఇంటర్మీడియట్ విద్యార్థులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న హాల్ టికెట్ల పక్రియ పూర్తయింది. మార్చిలో జరగనున్న ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలకు సంబంధించి ప్రథమ, ద్వితీయ సంవత్సర విద్యార్థుల హాల్ టికెట్లను బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ తాజాగా విడుదల చేసింది. ఈ ఏడాది దాదాపు 9.9 లక్షల మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానుండటంతో, బోర్డు అన్ని ఏర్పాట్లను ముమ్మరం చేసింది. షెడ్యూల్ ప్రకారం, ఫిబ్రవరి 25 నుంచి ఇంటర్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. హాల్ టికెట్లు ఇప్పటికే ఆన్‌లైన్‌లో అందుబాటులోకి వచ్చాయి. అయితే, విద్యార్థులు నేరుగా డౌన్‌లోడ్ చేసుకునే సదుపాయంతో పాటు, వారి సంబంధిత కళాశాల ప్రిన్సిపాళ్ల నుండి ధ్రువీకరించిన హాల్ టికెట్లను తీసుకోవాలని బోర్డు సూచించింది. విద్యార్థుల సౌకర్యార్థం వారి రిజిస్టర్డ్ మొబైల్ నంబర్లకు హాల్ టికెట్ డౌన్‌లోడ్ చేసుకునే లింక్‌ను కూడా పంపుతున్నారు. ఈసారి సాంకేతికతను జోడిస్తూ బోర్డు కీలక మార్పులు చేసింది. విద్యార్థులు తమ పరీక్షా కేంద్రాలను సులభంగా , ఖచ్చితంగా గుర్తించడానికి వీలుగా హాల్ టికెట్లపై కోడ్ ను ముద్రించారు. దీనిని స్కాన్ చేయడం ద్వారా సెంటర్ లొకేషన్ వివరాలను సులభంగా తెలుసుకోవచ్చు. ఒకవేళ హాల్ టికెట్‌లో పేరు, ఫోటో, సంతకం లేదా స్జబెక్టులకు సంబంధించి ఏవైనా తప్పులు ఉంటే, వెంటనే కళాశాల ప్రిన్సిపాల్ ద్వారా బోర్డు దృష్టికి తీసుకెళ్లాలని అధికారులు హెచ్చరించారు. పరీక్షల సమయం దగ్గర పడుతుండటంతో విద్యార్థులు ఒత్తిడికి లోనుకాకుండా ప్రణాళికాబద్ధంగా చదువుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. హాల్ టికెట్లు అందిన వెంటనే అన్ని వివరాలు సరిచూసుకోవడం, పరీక్షా కేంద్రాన్ని ఒక రోజు ముందే సందర్శించడం వంటి జాగ్రత్తలు తీసుకోవాలని బోర్డు అధికారులు తెలిపారు. ఈ నెలాఖరు నుంచే ప్రారంభం కానున్న ఈ వార్షిక పరీక్షల కోసం రాష్ట్రవ్యాప్తంగా వందలాది కేంద్రాలను సిద్ధం చేశారు.

# గద్దర్ జ్యూరీ కమిటీలో మార్పు

## స్పెషల్ అవార్డ్స్' విభాగం జ్యూరీ చైర్మన్‌గా తమ్మారెడ్డి

**హైదరాబాద్,ఫిబ్రవరి19 :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సినిమా రంగానికి ఇచ్చే అత్యున్నత పురస్కారాలైన గద్దర్ ఫిల్మ్ అవార్డ్స్ పక్రియను వేగవంతం చేసింది. ఈ క్రమంలో జ్యూరీ కమిటీలో కీలకమైన మార్పు చేస్తూ అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. గద్దర్ ఫిల్మ్ అవార్డ్స్‌లో భాగంగా ఇచ్చే 'స్పెషల్ అవార్డ్స్' విభాగం జ్యూరీ చైర్మన్‌గా ప్రముఖ నిర్మాత, విశ్లేషకుడు తమ్మారెడ్డి భరద్వాజాను రేవంత్‌రెడ్డి ప్రభుత్వం నియమించింది. ఇప్పటి వరకు ఈ బాధ్యతల్లో ఉన్న లెజెండరీ దర్శకుడు కె. రాఘవేంద్రరావు స్థానంలో ఇప్పుడు తమ్మారెడ్డి భరద్వాజ బాధ్యతలు స్వీకరించనున్నారు. చలనచిత్ర పరిశ్రమలో తమ్మారెడ్డికి ఉన్న సుదీర్ఘ అనుభవం, సామాజిక అంశాలపై ఆయనకున్న అవగాహనను పరిగణనలోకి తీసుకుని ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ప్రజా గాయకుడు గద్దర్ స్మారకార్థం తెలంగాణ ప్రభుత్వం ఈ అవార్డులను ప్రవేశపెట్టింది. గద్దర్ పేరుతో ఇస్తున్న ఈ అవార్డులు తెలుగు చిత్ర పరిశ్రమలో నూతన ఉత్తేజాన్ని నింపనున్నాయి. ముఖ్యంగా తెలంగాణ సంస్కృతి, కళలను ప్రతిబింబించే చిత్రాలకు ఈ అవార్డులలో ప్రాధాన్యత దక్కే అవకాశం ఉంది. గతంలో ఉన్న నంది అవార్డుల స్థానంలో ఈ నూతన అవార్డులను ప్రతి ఏడాదీ అందించాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. 2024 - 25 సంవత్సరంలో విడుదలైన సినిమాలలో అద్భుతమైన ప్రతిభ కనబరిచిన నటీనటులు, సాంకేతిక నిపుణులను ఎంపిక చేయనున్నట్లు సమాచారం.

# లక్ష్యాన్ని సాధించే దిశగా కార్యాచరణ

**సామాజిక సంక్షేమం, ఆర్థిక సాధికారత, ప్రతి పౌరుడికి న్యాయం**

**స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ విజయంపై సిఎం, మంత్రులకు అభినందన**

**తెలంగాణ కాంగ్రెస్ నేతల సమావేశంపై ఎక్స్ వేదికగా ఖర్గే వెల్లడి**

**కాంగ్రెస్ అగ్రనేతలతో రెండు గంటల పాటు సిఎం, మంత్రుల భేటీ**

**మేడారం జాతర నిర్వహించినందుకు మంత్రి సీతక్కకు ప్రత్యేక అభినందనలు**



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి19 :** సమానత్వంతో కూడిన తెలంగాణ నిర్మాణం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, 'ప్రజల తెలంగాణ' లక్ష్యాన్ని సాధించే దిశగా కార్యాచరణను రూపొందించినట్లు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే పేర్కొన్నారు. సామాజిక సంక్షేమం, ఆర్థిక సాధికారత, ప్రతి పౌరుడికి న్యాయం అందించడం తమ ప్రధాన సంకల్పమని ఆయన వెల్లడించారు. ఢిల్లీలోని మల్లికార్జున ఖర్గే నివాసంలో తెలంగాణ కాంగ్రెస్‌కు సంబంధించిన కీలక సమీక్ష సమావేశం జరిగింది. పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీ కూడా పాల్గొన్నారు. ఈ సమావేశానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్‌తో పాటు పలువురు మంత్రులు శ్రీధర్ బాబు, కోమటి రెడ్డి వెంకట రెడ్డి, దామోదర రాజనర్సింహా, అడ్లూరి లక్ష్మణ్, అజహరుద్దీన్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, సీతక్క, కొండా సురేఖ, ఉత్తమ్ కుమార్ రెడ్డిలు పాల్గొన్నారు. ఈ సమావేశంలో తెలంగాణ ప్రభుత్వ రెండేళ్ల పాలనపై ప్రోగ్రెస్ రిపోర్ట్, పార్టీ ప్రస్తుత పరిస్థితులు, ఇటీవల జరిగిన ఎన్నికల ఫలితాలు, భవిష్యత్ కార్యాచరణ వంటి అంశాలపై సమగ్రంగా చర్చ జరిగింది.సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులను ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అభినందించారు. ముఖ్యంగా తెలంగాణ మున్సిపల్ ,స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ సాధించిన ఘనవిజయం నేపథ్యంలో ఈ సమీక్ష సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. సమావేశంలో పార్టీ భవిష్యత్ కార్యాచరణపై కీలక నిర్ణయాలు తీసుకున్నామని, ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటినీ కచ్చితంగా అమలు చేస్తామని స్పష్టం చేశారు. ఈ సమావేశానికి సంబంధించిన వివరాలను మల్లికార్జున ఖర్గే తన అధికారిక ఎక్స్ ఖాతాలో వెల్లడించారు. తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ ఘనవిజయం సాధించిందని, రాష్ట్ర నాయకులు, మంత్రులతో కలిసి సమగ్ర సమీక్ష నిర్వహించినట్లు తెలిపారు. ప్రజల ఆశయాలను నెరవేర్చే దిశగా తదుపరి కార్యాచరణపై చర్చించామని, సామాజిక

సంక్షేమం, ఆర్థిక సాధికారత, అందరికీ న్యాయం అనే లక్ష్యాలతో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. ప్రతి పౌరుడి ఆకాంక్షలను సాకారం చేస్తూ సమగ్ర తెలంగాణ నిర్మాణానికి కట్టుబడి ఉన్నామని ఆయన స్పష్టం చేశారు. సుమారు 2 గంటలపాటు భేటీ కొనసాగింది. తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించింది. సీఎం, మంత్రులు, నాయకులతో సమగ్ర సమీక్ష నిర్వహించాం. సామాజిక సంక్షేమం, ఆర్థిక సాధికారత, అందరికీ న్యాయం చేయడంతో పాటు ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేందుకు కట్టుబడి ఉన్నాం. ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నాం అని ఖర్గే పేర్కొన్నారు. ఈ సమావేశంలో మేడారం జాతరను ఘనంగా నిర్వహించినందుకు మంత్రి సీతక్కను కాంగ్రెస్ అగ్రనేతలు అభినందించారు. ఆదివాసీల అతిపెద్ద జాతరగా ప్రసిద్ధి చెందిన మేడారం జాతరపై సుమారు పది నిమిషాల పాటు చర్చ జరిగింది. సమావేశంలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, రాహుల్ గాంధీ.. మేడారం జాతర చరిత్ర, ప్రాశస్త్యం గురించి మంత్రి సీతక్కను వివరాలు అడిగి తెలుసుకున్నారు. సమ్మక్క-సారలమ్మల పోరాట గాథను ఖర్గే, రాహుల్ ఆసక్తిగా విన్నారు. సమ్మక్క ? సారలమ్మల చరిత్రను దేశవ్యాప్తంగా చాటేందుకు సినిమా తీయాలని రాహుల్ గాంధీ సూచించారు. పార్టీ సమావేశంలో మంత్రి సీతక్క, రాహుల్ గాంధీ మధ్య సరదా సంభాషణ జరిగింది. మేడారం జాతరకు ఆహ్వానిస్తే తాము తప్పకుండా హాజరయ్యేవారమని రాహుల్ గాంధీ అన్నారు. 'ఆహ్వానిస్తే తాను కూడా తల్లుల దర్శనానికి వచ్చే వాడిని' అని మల్లికార్జున్ ఖర్గే తెలిపారు. అయితే సమయాభావం వల్ల వ్యక్తిగతంగా ఆహ్వానించలేకపోయినట్లు మంత్రి సీతక్క వివరించారు. వచ్చే జాతరకు తప్పకుండా అధికారిక ఆహ్వానం అందిస్తామని సీతక్క అన్నారు. 'ఆహ్వానం అందితే తప్పకుండా వస్తాము' అని రాహుల్ గాంధీ, ఖర్గే హామీ ఇచ్చారు.

# చెంగిచర్లలో బాలికపై గ్యాంగ్‌రేప్

## నిందితుల్లో ఇద్దరు మైనర్లతో పాటు మరోవ్యక్తి

**చార్మినార్‌లో షాపింగ్‌కు వెళ్లగా బాలుడితో పరిచయం**

**స్కూల్‌కు వెళ్తున్నానని చెప్పి బాలుడిని కలిసిన బాలిక**

**కత్తితో బెదిరించి, నోట్లో మద్యం పోసి బాలికపై అఘాయిత్యం**

**పుప్పాలగూడలో కలకలం రేపిన సామూహిక లైంగికదాడి**

**ఇద్దరు నిందితుల అరెస్ట్, పరారీలో మైనర్**

**హైదరాబాద్ :** సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో పగలూ రాత్రి అన్న తేడా లేకుండా దోపిడీలు, దొంగతనాలతోపాటు గ్యాంగ్‌రేప్‌ల సంఖ్య రోజురోజుకూ పెరిగిపోతున్నది. గతంలో ఈ ప్రాంతంలో పలు రకాల గంజాయి, మత్తు పదార్థాల విక్రయాలు, హత్యలు చోటుచేసుకున్నాయి. అంతేకాకుండా దారిదోపిడీ ఘటనలు జరిగాయి. ఇప్పుడు బాలికకు మాయమాటలు చెప్పి నిర్మానుష్య ప్రాంతాలకు తీసుకెళ్లి సామూహిక లైంగికదాడి చేసిన ఘటన నార్సింగి పోలీస్‌స్టేషన్ పరిధిలో వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళితే... 16 ఏండ్ల బాలిక నార్సింగి సర్కిల్ పుప్పాలగూడలోని తన అమ్మమ్మ వద్ద ఉంటూ పదోతరగతి చదువుతున్నది. ఈనెల 16న ఉదయం స్కూల్‌కు వెళుతున్నానంటూ చెప్పి ఇంట్లో నుంచి బయటకు వెళ్లింది. తిరిగి ఇంటికి రాకపోవడంతో మరుసటిరోజు బాలిక తల్లి నార్సింగి పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసి గాలింపు చర్యలు చేపట్టారు. ఏడు రోజుల ముందు అంటే ఫిబ్రవరి 7న బాలిక చార్మినార్‌లో షాపింగ్‌కు వెళ్లింది. అక్కడ తలాబ్‌కట్ట ప్రాంతానికి చెందిన 16 ఏండ్ల బాలుడితో బాలికకు పరిచయం ఏర్పడింది. ఆ తర్వాత ఇద్దరూ ఫోన్ కాంటాక్ట్‌లో ఉన్నారు. ఈ నెల 16న బాలిక స్కూల్‌కు వెళ్తున్నానంటూ చెప్పి ఆ బాలుడిని కలిసింది. ఇద్దరు కలిసి చార్మినార్ చుట్టూ తిరిగిన తర్వాత ఆ బాలుడు తన స్నేహితుడు ఇమ్రాన్, మరో బాలుడితో కలిసి ఆమెను ఆటోలో చెంగిచర్ల ప్రాంతంలోని డబుల్‌బెడ్ రూమ్ ఇంటికి తీసుకెళ్లాడు. అక్కడ కత్తితో బెదిరించి, బలవంతంగా మద్యం నోట్లో పోసి సామూహిక లైంగికదాడి చేశారు. అంతటితో ఆగకుండా బాలికను వివస్త్రను చేసి అక్కడే వదిలేసి పరారయ్యారు. చెంగిచర్ల వద్ద ఉన్న డబుల్‌బెడ్‌రూమ్ ఇంటిలో ఓ బాలిక దీనస్థితిలో ఉన్నట్టు తెలుసుకున్న నార్సింగి పోలీసులు అక్కడకు చేరుకుని బాలికను చికిత్సనిమిత్తం దవాఖానకు తరలించారు. ఈనెల 18న చెంగిచర్లలో ఇద్దరు నిందితులను అరెస్టు చేశామని, మరో బాలుడు పరారీలో ఉన్నట్టు పోలీసులు తెలిపారు. బాలికపై అత్యాచారానికి పాల్పడిన ప్రధాన నిందితుడు ఇమ్రాన్, అతనితోపాటు మరో ఇద్దరు మైనర్లపై నార్సింగి పోలీసులు విచారణ ముమ్మరం చేశారు. ఇమ్రాన్ అనేక కేసుల్లో నిందితుడిగా ఉన్నట్టు తేల్చారు. అతడిపై దోపిడీ, దొంగతనం, లైంగికదాడి వంటి 8 కేసులున్నట్టు గుర్తించారు. రెయిన్‌బజార్ పోలీస్‌స్టేషన్‌లో అనుమానితుడిగా షీట్ ఓపెన్‌చేసినట్టు తెలిపారు. అత్యాచారానికి పాల్పడిన నిందితులందరూ ఒకే సామాజికవర్గానికి చెందినవారని పోలీసులు తెలిపారు.



# దక్షిణ మండల విద్యుత్ సంస్థలో అవినీతి

## 8మంది ఇంజనీర్లను సస్పెండ్ చేస్తే ఉత్తర్వులు

## తెలంగాణ ప్రభుత్వం సంచలన నిర్ణయం

**హైదరాబాద్,ఫిబ్రవరి19 :** దక్షిణ మండల విద్యుత్ సంస్థలో అవినీతి ఆరోపణలపై తెలంగాణ ప్రభుత్వం కీలక చర్యలు చేపట్టింది. అవినీతికి పాల్పడ్డారనే ఆరోపణల నేపథ్యంలో మొత్తం 8 మంది ఇంజినీర్లను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. విజిలెన్స్ విచారణలో అవినీతి ఆరోపణలు నిజమని తేలడంతో ఈ చర్యలు తీసుకుంది. ఈ ఘటన విద్యుత్ శాఖలో తీవ్ర చర్చకు దారి తీసింది. ప్రజలకు సేవలందించే కీలక విభాగంలో అవినీతి చోటుచేసుకోవడం ఆందోళనకరంగా మారింది. విద్యుత్ శాఖలో అవినీతి జరుగుతోందన్న ఆరోపణలపై కొంతకాలంగా అనేక ఫిర్యాదులు అందాయి. మొత్తం 150కు పైగా ఫిర్యాదులు అందిన నేపథ్యంలో.. విజిలెన్స్ అధికారులు సమగ్ర విచారణ చేపట్టారు. ఈ విచారణలో భాగంగా అధికారులు పలు ఆధారాలను సేకరించారు. ఫిర్యాదుల్లో పేర్కొన్న అంశాలను పరిశీలించి సంబంధిత ఇంజినీర్ల పాత్రను గుర్తించారు. ఈ విచారణలో అవినీతి జరిగినట్లు స్పష్టమైన ఆధారాలు లభించాయి. విజిలెన్స్ విచారణలో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఇంజినీర్లు ఫోన్ పే, గూగుల్ పే వంటి డిజిటల్ చెల్లింపు మార్గాల ద్వారా లంచాలు తీసుకున్నట్లు అధికారులు గుర్తించారు. సాధారణంగా నగదు రూపంలో జరిగే లంచాల స్థానంలో డిజిటల్ చెల్లింపులను ఉపయోగించడం గమనార్హం. సేవలు అందించేందుకు, ఫైళ్లను త్వరగా పరిష్కరించేందుకు, కొత్త కనెక్షన్లు ఇచ్చేందుకు 8 మంది అధికారులు లంచాలు తీసుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. డిజిటల్ చెల్లింపుల ద్వారా జరిగిన లావాదేవీలను అధికారులు సాంకేతికంగా పరిశీలించి ఆధారాలు సేకరించారు. సస్పెండ్ అయిన వారిలో అసిస్టెంట్ డివిజనల్ ఇంజినీర్లు , అసిస్టెంట్ ఇంజినీర్లు, సబ్ ఇంజినీర్లు ఉన్నారు. మొత్తం 8 మంది అధికారులపై సస్పెన్షన్ వేటు పడింది. వారిపై మరింత శాఖాపరమైన విచారణ కూడా చేపట్టే అవకాశం ఉంది. అవినీతి విషయంలో తెలంగాణ సర్కార్ కఠిన వైఖరి అవలంభిస్తోంది. ప్రజలకు సేవలందించే ప్రభుత్వ శాఖల్లో అవినీతి సహించమని ప్రభుత్వం స్పష్టం చేసింది. అవినీతికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు. ఈ కేసులో మరికొందరి పాత్ర కూడా ఉండే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు. విచారణ కొనసాగుతున్న నేపథ్యంలో మరిన్ని చర్యలు తీసుకునే అవకాశం ఉంది. విద్యుత్ శాఖలో పారదర్శకత పెంచేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. ప్రభుత్వ ఉద్యోగులు ఎవరైనా లంచాలు డిమాండ్ చేస్తే వెంటనే ఫిర్యాదు చేయాలని అధికారులు సూచిస్తున్నారు. అవినీతి నిర్మూలనకు ప్రజల సహకారం అవసరమని తెలిపారు.

# రేవంత్‌రెడ్డి క్వాష్ పిటిషన్‌పై హైకోర్టు విచారణ

**హైదరాబాద్,ఫిబ్రవరి19 :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టు విచారణ చేపట్టింది. భూపాలపల్లి, మొగులపల్లి పోలీస్‌స్టేషన్లలో 2023లో రేవంత్‌రెడ్డిపై కేసులు నమోదయ్యాయి. ఈ కేసులకు సంబంధించి భూపాలపల్లి కోర్టులో హాజరునుంచి హైకోర్టు మినహాయింపు నిచ్చింది. బహిరంగ సభల్లో తనపై తీవ్ర ఆరోపణలు చేశారంటూ బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి చేసిన ఫిర్యాదు మేరకు రేవంత్‌పై 2 కేసులు నమోదయ్యాయి. ఈ రెండు కేసులను కొట్టివేయాలని రేవంత్‌రెడ్డి క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ చేపట్టిన హైకోర్టు.. కోర్టులో హాజరు నుంచి మినహాయింపు ఇచ్చింది. కౌంటర్ దాఖలుకు గండ్ర తరఫు న్యాయవాది సమయం కోరడంతో తదుపరి విచారణను న్యాయస్థానం 3 వారాలకు వాయిదా వేసింది.

# జాతిపిత అని చెప్పుకోవడానికి సిగ్గుండాలి

## కెసిఆర్ జాతిపిత ప్రకటనపై మండిపడ్డ కడియం శ్రీహరి



**జనగామ :** తెలంగాణ రాజకీయాల్లో 'జాతిపిత' అనే పదం ఇప్పుడు పెను దుమారం రేపుతోంది. బీఆర్ఎస్ అధినేత కెసిఆర్‌ను ఆయన పార్టీ నేతలు 'తెలంగాణ జాతిపిత'గా అభివర్ణించడాన్ని కాంగ్రెస్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తీవ్రంగా తప్పుబట్టారు. భారతదేశానికి జాతిపిత ఒక్కరేనని, ఆయన మహాత్మా గాంధీ అని.. అలాంటి మహనీయుడితో కెసిఆర్‌ను పోల్చడం గాంధీజీని అవమానించడమేనని ఆయన మండిపడ్డారు. అసలు కెసిఆర్ కు జాతిపిత అని చెప్పుకోవడానికి సిగ్గుండాలని ఆయన అత్యంత ఘాటుగా విమర్శించారు. నిజంగానే కెసిఆర్ జాతిపిత అయితే, ప్రస్తుతం రాష్ట్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఆయన ఎందుకు స్పందించడం లేదని కడియం శ్రీహరి ప్రశ్నించారు. ప్రజల కోసం పోరాడాల్సిన ప్రతిపక్ష నేత, అసెంబ్లీ సమావేశాలకు రాకుండా ఎక్కడ ఉన్నారని ఆయన నిలదీశారు. ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని అసెంబ్లీలో ఎందుకు నిలదీయడం లేదో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కేవలం సెంటిమెంట్‌ను వాడుకుని రాజకీయాలు చేయడం తప్ప, క్షేత్రస్థాయిలో ప్రజల మధ్యకు వచ్చి వారి కష్టాలను తీర్చే ఉద్దేశం కెసిఆర్‌కు లేదని ఎద్దేవా చేశారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో కల్వకుంట్ల కుటుంబం చేసిన అవినీతి, అక్రమాలతో ప్రజలు విసిగిపోయారని కడియం ఆరోపించారు. అందుకే ప్రజలు ఆ పార్టీని తిరస్కరించి, ఓటు వేయడానికి ఇష్టపడలేదని స్పష్టం చేశారు. కాళేశ్వరం లాంటి ప్రాజెక్టులను కూలిపోయేలా నిర్మించడమే కాకుండా, రాష్టాన్ని అప్పుల ఊబిలోకి నెట్టి దివాళా తీయించారు. ఎన్నో స్కామ్‌లలో ఇరుక్కున్న నేతను జాతిపిత అని ఎలా పిలుస్తారని ఆయన నిప్పులు చెరిగారు. అధికారం కోల్పోయినప్పటికీ బీఆర్ఎస్ నాయకుల ప్రవర్తనలో ఏమాత్రం మార్పు రాలేదని కడియం దుయ్యబట్టారు. వారి అహంకారం, అహంభావం వల్లే ప్రజలు వారికి దూరమయ్యారని, ఇప్పటికైనా చౌకబారు రాజకీయాలు మానుకోవాలని హితవు పలికారు. తెలంగాణ ఉద్యమంలో ప్రతి ఒక్కరూ పాల్గొన్నారని, ఇది ఎవరి సొత్తు కాదని గుర్తు చేశారు. ఇప్పటికైనా వాస్తవాలను గ్రహించి ప్రవర్తించకపోతే భవిష్యత్తులో ప్రజలు మరింత గుణపాఠం చెబుతారని ఆయన హెచ్చరించారు.

# కడియం శ్రీహరీ.. నోరు అదుపులో పెట్టుకో

## కుత్బుల్లాపూర్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే కేపీ వివేకనంద

**హైదరాబాద్,ఫిబ్రవరి19 :** స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని కుత్బుల్లాపూర్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే కేపీ వివేకనంద అన్నారు. కేసీఆర్ జాతిపిత ఎలా అవుతాడని కడియం చేసిన వ్యాఖ్యలపై ఆయన స్పందించారు. కడియం శ్రీహరి తన హోదాకు మించి మాట్లాడుతున్నాడు. కడియం లాగ కేసీఆర్ ఎప్పుడూ ఆత్మగౌరవాన్ని తాకట్టు బెట్టుకొని, పదవుల కోసం పాకులాడి, బేరసారాలు చేయలేదన్నారు. తెలంగాణ కోసం కేసీఆర్ తన ప్రాణాలను సైతం లెక్క చేయకుండా, 13 సంవత్సరాలు నిరంతరం పోరాడాడని ఇదే కడియం శ్రీహరి అనలేదా అని సూటిగా ప్రశ్నించారు. ఈరోజు ఏ మొహం పెట్టుకొని ఈ వ్యాఖ్యలు చేస్తున్నాడు ఆయనకే తెలియాలన్నారు. రాజకీయ అవసరాల కోసం రంగులు మార్చిన నీ లాంటి వారు కేసీఆర్‌ను అనే అర్హతల లేదని విమర్శించారు. ఇప్పుడు ఏ పార్టీలో ఉన్నాడో ఆయనకే స్పష్టత లేదని ఎద్దేవా చేశారు.

# వచ్చే మేలో పార్టీని ప్రకటిస్తా

## ప్రధాన ప్రతిపక్షంగా ఎదుగుతాం.. అధికారంలోకి రావడం ఖాయం

### తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత



**హైదరాబాద్,ఫిబ్రవరి 19 :** తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తన కొత్త రాజకీయ పార్టీ ప్రకటనకు ముహూర్తం ఖరారు చేశారు. మే నెల మొదటి వారంలో మంచి రోజు చూసుకుని పార్టీని అధికారికంగా ప్రకటిస్తామని ఆమె వెల్లడించారు. పార్టీ పేరులో 'తెలంగాణ' అనే పదం తప్పనిసరిగా ఉంటుందని కవిత స్పష్టం చేశారు. ఎన్నికల్లో ఎక్కడి నుంచైనా పోటీ చేయవచ్చని అన్నారు. వచ్చే ఎన్నికల్లో తన మొదటి ఛాయిస్ సిద్దిపేట అని, రెండో ఛాయిస్ బోధన్ అని పేర్కొన్నారు. భవిష్యత్తులో తెలంగాణలో బీజేపీ ఉండదని, ప్రధాన ప్రతిపక్షంగా తామే అవుతామని కవిత ధీమా వ్యక్తం చేశారు. వచ్చే ఎన్నికల్లో అధికారంలోకి తామే వస్తామని, ప్రజల సమస్యలపై పోరాటం చేస్తామని చెప్పారు. ఎంపీటీసీ, జడ్పీటీసీలతో పాటు జీహెచ్ఎంసీ ఎన్నికల్లో కూడా పోటీ చేస్తామని ప్రకటించారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీఆర్ఎస్ దారిలోనే వెళ్తోందని, కొత్త తరహా రాజకీయం చేయడం లేదని విమర్శించారు. తన పార్టీ వ్యక్తుల మీద కాకుండా వ్యవస్థల మీద నడవాలన్నారు. ప్రాంతీయ పార్టీలు లీడర్ సెంట్రిక్‌గా ఉంటాయని.. కానీ వ్యవస్థ నిర్మాణం జరగాలని, సైద్ధాంతిక పునాది ఉండాలని అన్నారు. మహిళలను అవమానించవద్దన్నారు కవిత. వైఎస్ షర్మిలా రెడ్డి నేడు ఏపీలో ఒక జాతీయ పార్టీకి అధ్యక్షురాలిగా ఉన్నారని.. కానీ, షర్మిల తెలంగాణలో పార్టీ పెట్టడం ప్రజలకు నచ్చలేదని తెలిపారు. చిరంజీవి పార్టీ పెట్టి మూసివేయలేదా అని ప్రశ్నించారు. 'నా లైన్‌లో నేను వెళు_న్నా.. నా ప్రయత్నం నాది' అని అన్నారు. తెలంగాణ వాదమే తమ పార్టీ మొదటి లైన్ అని తేల్చిచెప్పారు. ఎన్టీఆర్ పార్టీ పెట్టినప్పుడు కింది స్థాయి నుంచి వచ్చినవారు కేంద్ర మంత్రులు అయ్యారని చెప్పుకొచ్చారు. కొత్త తరానికి తాను పెట్టబోయే పార్టీలో అవకాశాలు ఉంటాయని కవిత పేర్కొన్నారు.

# పంజాగుట్ట చట్నీస్ మెట్ల వ్యవహారం

## హైడ్రా జోక్యంతో పరిష్కారం

**హైదరాబాద్,ఫిబ్రవరి19 :** హైదరాబాద్‌లోని చట్నీస్ పంజాగుట్ట బ్రాంచ్‌లో దశాబ్ద కాలంగా నెలకొన్న వివాదానికి హైడ్రా అధికారులు తెరదించారు. చట్నీస్ హోటల్ నిర్వాహకులు నిబంధనలకు విరుద్ధంగా మూసివేసిన మెట్ల మార్గాన్ని హైడ్రా అధికారులు గురువారం తెరిపించారు. పదేళ్లుగా అపరిష్కృతంగా ఉన్న ఈ సమస్యపై హైడ్రా తీసుకున్న నిర్ణయం స్థానికంగా పెద్ద చర్చకు దారితీసింది. పంజాగుట్టలోని చట్నీస్ హోటల్ నిర్వాహకులు భవనంలోని పై అంతస్తులకు వెళ్లే మెట్ల మార్గాన్ని నిబంధనలకు విరుద్ధంగా మూసివేసి అడ్డంకులు సృష్టించారని బాధితులు ఆరోపించారు. ముఖ్యంగా కరోనా లాక్‌డౌన్ సమయం నుంచి పైఅంతస్తుల్లోని ఇతర యజమానులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా,

పూర్తిగా తమ గుప్పిట్లోకి తీసుకున్నారని తెలిపారు. గత పదేళ్లుగా భవనంలోని ఇతర యజమానులు తమ వ్యాపారాలకు, రాకపోకలకు ఆటంకం కలుగుతోందని జీహెచ్ఎంసీ అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినా ఫలితం లేదని తెలిపారు. అయితే ఈ సమస్యపై బాధితులు ఇటీవల హైడ్రా అధికారులను ఆశ్రయించారు. ఫిర్యాదును స్వీకరించిన హైడ్రా బృందం ఇవాళ క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి, వెంటనే ఆ మెట్ల మార్గాన్ని తెరిపించారు. హైడ్రా రాకతో తమ సమస్య పరిష్కారానికి మార్గం సుగమం అయిందంటూ బాధితులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ఆరు గ్యారెంటీలపై స్పష్టత ఇవ్వాలి

**ఇచ్చిన హామీ మేరకు కేటాయింపులు చేపట్టాలి**

**ఈ బడ్జెట్‌లో కేటాయింపులతో నిజాయితీ చాటాలి**

**రాబోయే బడ్జెట్‌లో హామీల అమలుకు నిధులు కేటాయించాలని డిమాండ్**

**ఆరు గ్యారెంటీలు సహా 95 శాతం హామీలు పెండింగ్‌లో ఉన్నాయని విమర్శ**

**నిధులు కేటాయించకపోతే ప్రజలతో కలిసి ప్రభుత్వాన్ని నిలదీస్తామని హెచ్చరిక**

**గ్యారెంటీలకు చట్టబద్ధత కల్పించాలన్న బీఆర్ఎస్**

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కేటీఆర్ బహిరంగ లేఖ**




**హైదరాబాద్ :** ఆరు గ్యారెంటీల పేర్లు చెప్పి అధికారంలోకి వచ్చి వాటి అమలను పక్కన పెట్టారని, ఇప్పటి వరకు ప్రవేశపెట్టిన రెండు బడ్జెట్‌లో కేటాయింపులు చేయలేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. ఆరు గ్యారెంటీలో హామీ ఇచ్చిన మహిళలు, వృద్ధులు, విద్యార్థి, యువత, రైతన్నల కోసం భారీగా నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. డిక్లరేషన్ల పేరుతో హామీలు ఇచ్చిన మేరకు బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు ఈ బడ్జెట్లో నిధులు కేటాయించాలని కేటీఆర్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బహిరంగలేఖ రాశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వచ్చి దాదాపు సగం కాలం పూర్తవుతున్నా ,ఇప్పటికీ హామీల్లో 95 శాతం పెండింగ్‌లోనే ఉన్నాయని ఆరోపించారు. ఈ సారైన బ్జడెట్ లో కేటాయింపులు చేయాలని లేనిపక్షంలో తెలంగాణ సమాజం ఇంకా ఓపికపట్టే ప్రసక్తే లేదని గుర్తుచేశారు. ఆయా వర్గాలకు రెండు సంవత్సరాలుగా ఎగ్గొట్టిన హామీలను, కాంగ్రెస్ ఇస్తామని చెప్పిన నిధుల బకాయిలకు ఈ బడ్జెట్లో కేటాయింపులు చేయాలని డిమాండ్ చేశారు. ఆరు గ్యారంటీలకు చట్టబద్ధత తీసుకువస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం దాని నిలబెట్టుకోవాలన్నారు. ఈసారి కూడా హామీల అమలకు నిధులు కేటాయించకుంటే ప్రజల తరఫున ప్రభుత్వం పైన ఒత్తిడి తీసుకొస్తామని , మోసకారి కాంగ్రెస్‌ను ప్రజలపక్షాన నిలదీస్తామని హెచ్చరించారు. త్వరలోనే రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ ప్రవేశపెడుతున్న ఈ తరుణంలో 2023 అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా మీరిచ్చిన హామీల గురించి తెలంగాణ ప్రజల పక్షాన గుర్తుచేసేందుకే ఈ లేఖ రాస్తున్నానని వెల్లడించారు. తెలంగాణ ప్రజలకు ఆరు గ్యారెంటీలు, 420 హామీల పేరిట మభ్యపెట్టి రెండేళ్లు గడిచినా ఇప్పటికీ అమలుకు నోచుకోని నేపథ్యంలో, కనీసం ఈ సారి బ్జడెట్ లోనైనా అవసరమైన నిధులు కేటాయించాలని కోరుతూ నాలుగు కోట్ల ప్రజల పక్షాన మిమ్మల్ని కోరుతున్నానని అన్నారు. వృద్ధులు, వితంతువులకు అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం పెన్షన్‌ను నాలుగు వేలకు పెంచడానికి ఎన్ని నిధులు కావాలో లెక్కగట్టి ప్రతి పైసాను ఈ సారి బడ్జెట్‌లో కేటాయించాల్సిన బాధ్యత మీపై ఉంది. అలాగే రాష్ట్ర జనాభాలో సగభాగంగా ఉన్న ప్రతి ఒక్క మహిళకు మహాలక్ష్మి కింద నెలకు రూ. 2500లు అందజేస్తామని హామీ ఇచ్చి 25 నెలలు గడిచినా ఇప్పటికీ ఒక్క లబ్దిదారుకు ఒక్క పైసా దక్కలేదు. అందుకే ఈసారి బ్జడెట్ కేటాయింపుల్లో ఈ గ్యారెంటీ అమలుకు అడుగులు పడకపోతే ఆడబిడ్డలు ఊరుకునే ప్రసక్తే లేదనే విషయాన్ని గుర్తుచేస్తున్నాను. అలాగే కేసీఆర్ గారి హయాంలో తెలంగాణను పంజాబ్ నే తలదన్నేలా, దేశానికే ధాన్యాగారంగా తీర్చిదిద్దిన రైతులకు అందిన రైతుబంధును 15 వేలకు పెంచుతామని మాటిచ్చి మోసం చేసినందుకు ముందు క్షమాపణలు చెప్పి, ఆ మొత్తాన్ని బ్జడెట్ లో కేటాయించాలని అన్నదాతల పక్షాన కోరుతున్నాను. అలాగే ఇప్పటికే మూడుసార్లు పెండింగ్‌లో పెట్టిన రైతుబంధు పాత బకాయిలను కూడా చెల్లించాలన్న రైతుల డిమాండ్‌ను మీ ముందు ఉంచుతున్నాను. అలాగే కౌలు రైతులకు, రైతు కూలీలకు కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం వారి ఖాతాల్లో నిధులు జమ చేయాలని కోరుతున్నాను. కేవలం రైతులు, మహిళలకే కాదు, నిరుద్యోగులకిచ్చిన ప్రతి హామీ కూడా రెండేళ్ల నుంచి పెండింగ్ లోనే ఉంది. తొలి ఏడాదే రెండులక్షల ఉద్యోగాల భర్తీతోపాటు, జాబ్ క్యాలెండర్, నిరుద్యోగ భృతి వంటి హామీల అమలుకు కూడా బ్జడెట్ లో కేటాయింపులు చేయాలని తెలంగాణ యువతీ యువకుల పక్షాన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను. అలాగే ఉపాధి కోల్పోయి రోడ్డున పడ్డ ఆటో డ్రైవర్లకు ఇస్తానన్న ఆర్థిక సహాయం అందజేయడానికి 2026-2027 బడ్జెట్‌లో తగిన నిధులు కేటాయించాలని కోరుతూ బీఆర్ఎస్ పక్షాన కోరుతున్నాను. ప్రజాపాలన పేరిట మరొక్కసారి ప్రజలను మభ్యపెట్టడానికి, నిట్టనిలువునా మోసగించడానికే సన్నాహాలు చేస్తున్నట్లు కనబడుతోంది. అలాగే పనికిరాని అంశాలను తెరపైకి తెచ్చి ప్రతిసారి అటెన్షన్ డైవర్ట్ చేయాలని మీరు చేస్తున్న కుట్రలు తెలంగాణ సమాజానికి అర్థమైపోయాయన్నారు. మొదటి క్యాబినెట్ లోనే 6 గ్యారంటీలకు చట్టబద్ధత తీసుకువస్తామని నాడు పీసీసీ అధ్యక్షుడిగా మీరు హామీ ఇచ్చిన విషయాన్ని మీరు మరిచిపోయినట్టు నటించినా, ప్రజలకు మాత్రం అన్నీ గుర్తున్నాయనే విషయాన్ని స్పష్టంచేస్తున్నాను. నాటి గ్యారంటీ కార్డులే ఇవాళ బాకీ కార్డులై మీ పాపాలను ప్రజాక్షేత్రంలో ప్రశ్నిస్తున్నాయి.. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ కింద ఈ రెండేళ్లలో పెళ్లి చేసుకున్న ఆడిబిడ్డల తల్లులందరికీ తులం బంగారం బాకీ పడ్డారు. యువ వికాసం కింద రూ. 5 లక్షల విద్యా భరోసా కార్డు ఇవ్వనే లేదు. విద్యార్థినులకు స్కూటీలు రానేలేదు. ఫీజు రీయింబర్స్‌మెంట్ కూడా వేల కోట్లు బాకీ పేరుకుపోవడంతో విద్యార్థుల భవిష్యత్తు అంధకారంలో పడే ప్రమాదం పొంచి ఉంది. ఇలా చెప్పుకుంటూ పోతే 42 పేజీల అభయహస్తం మేనిఫెస్టోలోని 420 హామీల్లో 5 శాతం కూడా అమలు చేయకుండా తెలంగాణ ప్రజలను దగా చేసిన ఘనచరిత్ర కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందన్నారు. అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే 2 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేస్తామన్న హామీని మాట మార్చి ఐదేళ్లలో భర్తీ చేస్తామని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ పేర్కొనడం నిరుద్యోగ యువత గొంతుకోయడమే . అంతేకాదు నిరుద్యోగులకు ప్రతి నెలా రూ. 4 వేల నిరుద్యోగ భృతి చెల్లిస్తామన్న వాగ్దానాన్ని పూర్తిగా గంగలో కలిపి ఇప్పటివరకు నయా పైసా కూడా చెల్లించకుండా యువతను మోసగించారు. అభయహస్తంలో పొందుపరిచిన గ్యారెంటీలు, 420 హామీల అమలుకు ఎన్ని నిధులు అవసరమో ప్రకటించి బడ్జెట్‌లో ప్రతి పైసాకు లెక్క కట్టాలని తెలంగాణలోని సకల జనుల తరఫున డిమాండ్ చేస్తున్నాను. అని లేఖలో కేటీఆర్ పేర్కొన్నారు.

# ప్రజాతీర్పును కాలరాస్తున్న కాంగ్రెస్

**పోస్టింగ్‌ల కోసం పోలీసుల తొత్తు వ్యవహారాలు**

**క్యాతన్‌పల్లిలో బలమున్నా మంత్రి వివేక్ దుర్మార్గం**

**వచ్చేది బిఆర్ఎస్ ప్రభుత్వమే..అప్పుడ చూపిస్తాం**

**మీడియాతో హరీష్ రావు వ్యాఖ్య..**

**జైలులో బాల్క సుమన్‌కు పరామర్శ**



**ఆదిలాబాద్, ఫిబ్రవరి19 :** ప్రజలిచ్చిన తీర్పును గౌరవించకుండా కాంగ్రెస్ ప్రభుత్వం అరాచకాలకు పాల్పడుతుందని బిఆర్ఎస్ ఎమ్మెల్యే,మాజీ మంత్రి హరీష్‌రావు ఆరోపించారు. కాంగ్రెస్ అడుగులకు మడుగులు ఒత్తుతున్న పోలీసుల అధికారులపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని, రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని, వదిలి పెట్టబోమని హెచ్చరించారు. ఆదిలాబాద్ జైలులో ఉన్న మంచిర్యాల జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే బాల్కసుమన్‌ను గురువారం పరామర్శించారు. అనంతరం జైలు బయట హరీష్‌రావు మీడియాతో మాట్లాడారు. క్యాతనపల్లి మున్సిపల్‌లో 22 స్థానాలకు గాను 14 స్థానాలను బీఆర్ఎస్ గెలిస్తే, ప్రజలు ఇచ్చిన తీర్పును అంగీకరించకుండా, చైర్మన్ ఎన్నిక రోజు కావాలనే పోలీసు బందోబస్తు లేకుండా చేసి, చైర్మన్ ఎన్నిక జరగకుండా వాయిదా పడేలా చేశారని ఆరోపించారు. అధికారులు, పోలీసుల సమక్షంలో, మంత్రి వివేక్ చూస్తుండగానే దళిత, గిరిజన, మహిళా కౌన్సిలర్లపై దౌర్జన్యంగా, అసభ్యంగా ప్రవర్తించారని విమర్శించారు. బాల్క సుమన్, కోవ లక్ష్మిలను లోపలికి పంపించకుండా కేవలం కాంగ్రెస్ మంత్రిని ఎలా పంపిస్తారని ప్రశ్నించినందుకు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ నాయకులపై దాడి చేశారని పేర్కొన్నారు. బీఆర్ఎస్ నాయకులే దాడులు చేశారంటూ పోలీసులు అక్రమ కేసులు నమోదు చేసి బాల్క సుమన్‌ను అరెస్టు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. క్యాతన్‌పల్లి, జనగామ, ఇబ్రహీంపట్నం, ఆమనగల్ లో బీఆర్ఎస్ నాయకులను, కౌన్సిలర్లను పోలీసు బలగాలతో భయభ్రాంతులకు గురిచేశారని ఆరోపించారు. జనగామలో ఓటింగ్ కోసం బీఆర్ఎస్ కౌన్సిలర్ చేతి పైకెత్తితే, వెనుక నుంచి కాంగ్రెస్ కౌన్సిలర్లు చేతులు పట్టి లాగి బెదిరించే ప్రయత్నం చేశారని, అందులో దళిత మహిళ చేయి పట్టుకొని అసభ్యంగా ప్రవర్తించడం దుర్మార్గమని పేర్కొన్నారు. ఇబ్రహీంపట్నంలో తమ పార్టీకి స్పష్టమైన మెజార్టీ ఉన్నా ఎన్నికను అడ్డుకునే ప్రయత్నం చేశారని, అన్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు మెజారిటీ ఉన్నా గాని తాము అరాచకానికి పాల్పడలేదని వెల్లడించారు. బాల్క సుమన్‌ను వెంటనే విడుదల చేయాలని హరీష్‌రావు డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఖూనీ అవుతోందని మాజీ మంత్రి హరీశ్ రావు అన్నారు. కాంగ్రెస్ నేతలే పథకం ప్రకారం దాడి చేసి బీఆర్ఎస్ నేతలపై అక్రమ కేసులు పెట్టించారని ఆరోపించారు. బలం లేని చోట కాంగ్రెస్ ఎలా గెలుస్తుందో సీఎం రేవంత్ రెడ్డి చెప్పాలని డిమాండ్ చేశారు. మంత్రి వివేక్ వెంకటస్వామి తీరు జుగుప్సాకరంగా ఉందని హరీశ్ విమర్శించారు. పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పోస్టింగ్‌ల కోసం బీఆర్ఎస్ నేతలను వేధిస్తే ఊరుకునేది లేదని.. బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాక తగిన మూల్యం చెల్లించుకుంటారని పోలీసులను మాజీ మంత్రి హెచ్చరించారు. కాంగ్రెస్ పాలనపై ప్రజల తిరుగుబాటు మొదలైందన్నారు. 'రాహుల్ గాంధీ.. మీ రాజ్యాంగం ఏమైందో చెప్పాలి' అని డిమాండ్ చేశారు. క్యాతనపల్లి ఇన్సిడెంట్‌పై గవర్నర్ రిపోర్ట్ తెప్పించుకోవాలని హరీశ్ రావు కోరారు. 'వినాశకాలే విపరీత బుద్ధి.. పోలీసులూ తస్మాత్ జాగ్రత్త' అంటూ మాజీ మంత్రి హరీశ్ రావు వార్నింగ్ ఇచ్చారు. కాగా, జైల్లో ఉన్న బాల్కసుమన్‌ను హరీశ్ రావుతో పాటు ఎమ్మెల్యేలు అనిల్ జాదవ్, కోవా లక్ష్మి, మాజీ మంత్రి రామన్న పరామర్శించారు.

# దుండిగల్ మున్సిపల్ కార్యాలయంలో ఎసిబి సోదాలు

## రికార్డులు, లావాదేవీలపై అధికారుల తనిఖీలు

**మేడ్చల్,ఫిబ్రవరి19 :** మేడ్చల్ - మల్కాజ్‌గిరి జిల్లాలోని దుండిగల్‌లోని మున్సిపల్ కమిషనర్ కార్యాలయంలో ఏసీబీ అధికారులు గురువారం సోదాలు నిర్వహించారు. పరిపాలనా రికార్డులు, ఆర్థిక లావాదేవీలు, హాజరు రిజిస్టర్లు, పెండింగ్ దరఖాస్తుల వ్యవహారంపై విచారణ చేపట్టారు. మున్సిపల్ కార్యాలయం మొత్తం పనితీరుపై ఆడిట్, టెక్నికల్ విభాగంతో సహా సంబంధిత విభాగాలు సహాయం తీసుకున్నట్లు ఏసీబీ అధికారులు తెలిపారు. ఈ దాడుల్లో మున్సిపల్ కార్యాలయంలో అవకతవకలు జరిగినట్లు గుర్తించారు. టౌన్ ప్లానింగ్ సూపర్‌వైజర్లపై లంచాల ఆరోపణలు వెల్లువెత్తాయి. టౌన్ ఎ÷-లానింగ్ సూపర్‌వైజర్ లంచం తీసుకున్నట్లు ఏసీబీ అధికారులు గుర్తించారు. వాట్సాప్ చాట్‌లో ఈ వ్యవహారం బయటపడింది. సూపర్‌వైజర్ భర్త కంపెనీకి అనధికారికంగా నిధులు మళ్లించినట్లు గుర్తించారు. సోదాలు జరిగే సమయంలో ఒక అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్, ఐదుగురు అవుట్‌సోర్సింగ్ సిబ్బంది గైర్హాజరైనట్లు తెలిపారు. ÷ూఈం÷ూ ద్వారా పారిశుధ్య కార్మికుల హాజరు రికార్డులను తారుమారు చేసినట్లు గుర్తించారు. 49 భవనాల నిర్మాణాలకు కావాల్సిన అనుమతి దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని, వాటిలో 21 రోజుల పరిమితికి మించి 12 ఉన్నాయని ఏసీబీ అధికారులు తెలిపారు. అలాగే, 32 అనధికార నిర్మాణ కేసుల్లో 28 కేసుల్లో రెండవ నోటీసులు జారీ చేయకపోవడం, ఉ?5 అనధికార భవనాలకు ఉ?3 అనుమతిని అక్రమంగా మంజూరు చేసినట్లు గుర్తించారు. అధికారులపై వచ్చిన ఆరోపణలతో వారి ఖాతాల బ్యాంక్ స్టేట్‌మెంట్లను ఏసీబీ అధికారులు పరిశీలించనున్నారు. ఈ సోదాల్లో కార్యాలయ రికార్డులు, రిజిస్టర్లు, ÷ల్ నోట్స్, డిజిటల్ డేటా స్వాధీనం చేసుకున్నారు. సంబంధిత వ్యక్తులపై అవసరమైన చర్యలకు సిఫార్సు చేస్తూ తెలంగాణ ప్రభుత్వానికి ఏసీబీ అధికారులు నివేదిక ఇవ్వనున్నారు.

# దేవ్‌జీ లక్ష్యంగా కూంబింగ్

## కర్రెగుట్టల్లో భారీ ఎన్‌కౌంటర్

## ఐదురుగు మావోలు మృతి చెందినట్లు గుర్తింపు



**రాయపూర్ :** ఛత్తీస్‌గఢ్‌లో మళ్లీ భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. భద్రతా బలగాల కాల్పుల్లో ఐదుగురు మావోయిస్టులు మృతిచెందారు. మావోయిస్టు అగ్రనేత, ఆ పార్టీ కార్యదర్శి దేవ్ జీ లక్ష్యంగా కర్రెగుట్టల అటవీ ప్రాంతంలో భద్రతా బలగాలు కూంబింగ్ చేపట్టాయి. కర్రెగుట్టల్లో తలదాచుకున్న మావోయిస్టులు.. ఈ విషయాన్ని గమనించి భద్రతా బలగాలపైకి కాల్పులు జరిపారు. వెంటనే భద్రతా బలగాలు సైతం ఎదురుకాల్పులకు దిగాయి. ఇరువైపులా నుంచీ హోరాహోరీగా కాల్పులు జరిగాయి. కొద్దిసేపటి తర్వాత మావోయిస్టుల వైపు నుంచి కాల్పులు ఆగిపోయాయి. ఆ ప్రాంతంలో ఐదుగురు మావోయిస్టుల మృతదేహాలను భద్రతా బలగాలు గుర్తించాయి. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని భద్రతా బలగాలు వెల్లడించాయి. మృతుల్లో అగ్రనేతలు ఉండవచ్చని భద్రతా దళాలు భావిస్తున్నాయి. మధ్యప్రదేశ్ నుంచి కర్రెగుట్టల్లోకి మావోలు ప్రవేశించారంటూ నిఘా వర్గాలకు సమాచారం అందింది. ఈ నేపథ్యంలో నిఘా వర్గాల సమాచారం మేరకు భద్రతా బలగాలు.. ఈ ప్రాంతంలో కూంబింగ్ చేపట్టాయి. మరోవైపు దేశంలో మావోయిస్టులను నిర్మూలించేందుకు కేంద్రం చేపట్టిన ఆపరేషన్ కగార్ గడువు మరికొన్ని రోజుల్లో ముగియనుంది. ఈ నేపథ్యంలో ఆ లక్ష్యం దిశగా కేంద్రం అడుగులు వేస్తోంది. ఇప్పటికే వందలాది మంది మావోయిస్టులు మృతిచెందగా.. వేలాది మంది వివిధ రాష్ట్రాల ప్రభుత్వాల ఎదుట లొంగిపోయారు. పలువురు మావోలను ప్రభుత్వం ఇప్పటికే అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం తెలంగాణకు చెందిన 15మంది మావోయిస్టులు అజ్ఞాతంలో ఉన్నారు. ఆ జాబితాలో రాజిరెడ్డి అలియాస్ సంగ్రామ్, మావోయిస్టు కీలక నేత ముప్పాళ్ల లక్ష్మణరావు అలియాస్ గణపతి, పుసునూరి నరహరి అలియాస్ సంతోష్, ముప్పిడి సాంబయ్య, వార్త శేఖర్, జోడే రత్నభాయి, బడే చొక్కారావుల కోసం భద్రతా బలగాలు జల్లెడ పడుతున్నాయి. ఇక ఈ రెండేళ్లలో 588 మంది మావోయిస్టులు తెలంగాణ పోలీసుల ముందు లొంగిపోయినట్లు గణాంకాలు వెల్లడిస్తున్నాయి.

# నైజీరియా గనిలో విషయవాయువుల లీక్

## 37మందిని బలి తీసుకున్న ఘటన

**న్యూఢిల్లీ :** నైజీరియాలోని ఓ గనిలో విషవాయువులు లీకయ్యాయి. ఆ విష వాయువులను పీల్చి 37 మంది దుర్మరణం పాలయ్యారు. మరో 26 మంది తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. నార్త్ సెంట్రల్ నైజీరియాలోని ఓ గనిలో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. మంగళవారం తెల్లవారుజామున ఈ ఘటన చోటు చేసుకుందని అక్కడి పోలీస్ అధికారులు వెల్లడించారు. నార్త్ సెంట్రల్ నైజీరియాలోని ఎ÷-లాటూ రాష్ట్రంలోని ఓ గనిలో ఆకస్మికంగా లెడ్ ఆక్సైడ్, సల్ఫర్, కార్బన్ మోనాక్సైడ్ గ్యాస్‌లు లీక్ అయ్యాయి. ఈ వాయువులు మానవాళికి విషపూరితమైనవి. పైగా గనిలో వెంటిలేషన్ కూడా తక్కువగా ఉండడంతో వీటి ప్రభావం తీవ్రంగా ఉంటుంది. ఈ విష వాయువులను పీల్చి 37 మంది ప్రాణాలు కోల్పోయారు. మరో 26 మంది తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. వీరిని అధికారులు ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. నైజీరియా సర్కారు ఈ ప్రమాద ఘటనపై సమగ్ర విచారణకు ఆదేశించింది. గనిలో విష వాయువులు లీకవుతాయనే విషయంలో అవగాహన లేకపోవడంతోనే ప్రాణనష్టం ఎక్కువగా జరిగిందని అక్కడి మంత్రి చెప్పారు. ప్రమాదానికి కారణమైన గని సక్రమమైనదా, అక్రమమైనదా అనే కోణంలో కూడా దర్యాప్తు చేస్తున్నట్టు మంత్రి పేర్కొన్నారు.

# ఏప్రిల్ నుంచి పలు రాష్ట్రాల్లో ఎన్నికల సవరణ

## సర్ ప్రక్రియపై ఆయా రాష్ట్రాలకు ఈసి ఆదేశం




**న్యూఢిల్లీ :** దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో ఓటర్ల జాబితా సవరణ పక్రియపై కేంద్ర ఎన్నికల సంఘం కీలక ఆదేశాలు జారీ చేసింది. ఏప్రిల్ నుంచి దేశంలోని వివిధ రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో ఓటర్ల జాబితాను పక్కాగా రూపొందించేందుకు కేంద్ర ఎన్నికల సంఘం సన్నద్ధమవుతోంది. ఈ మేరకు పలు రాష్ట్రాలప్రధాన ఎన్నికల అధికారులకు అత్యవసరంగా లేఖలు రాసింది. ఏప్రిల్ నుంచి ఆయా రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమం ప్రారంభం కానుంది. ఈ పక్రియ ద్వారా ఓటర్ల జాబితాలో మార్పులు, చేర్పులు, కొత్త ఓటర్ల నమోదును అత్యంత పారదర్శకంగా నిర్వహించనున్నారు. కేంద్ర ఎన్నికల సంఘం మొత్తం 20కి పైగా రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు ఈ ఆదేశాలు జారీ చేసింది. వాటిలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, ఢిల్లీ, పంజాబ్, హర్యానా, హిమాచల్‌ప్రదేశ్, ఉత్తరాఖండ్, జమ్మూ / కాశ్మీర్, లడఖ్, కర్ణాటక, ఒడిశా, జార్ఖండ్, సిక్కిం, మణిపూర్, మేఘాలయ, మిజోరాం, నాగాలాండ్, త్రిపుర, మహారాష్ట్ర, దాద్రా నగర్ హవేలీ, డామన్ డయ్యూ ఉన్నాయి. సర్ కార్యక్రమానికి సంబంధించి సన్నాహక పనులను వీలైనంత త్వరగా పూర్తి చేయాలని కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశించింది. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడమే లక్ష్యంగా ఆయా రాష్ట్రాల అధికారులు చర్యలు చేపట్టాలని సూచించింది. 28 రాష్ట్రాలు, 8 కేంద్ర పాలిత ప్రాంతాల్లో అధికారులు వీలైనంత త్వరగా సన్నాహకాలను పూర్తి చేసి, ఏప్రిల్ 2026 నుంచి ప్రారంభమయ్యే సజావుగా జరిగేలా చూడాలని కేంద్ర ఎన్నికల సంఘం దిశానిర్దేశం చేసింది.

# మన ఆలోచనలకు అందనంతగా ఏఐ

## మానవ అభివృద్ధిలో ఏఐది కీలక భూమిక

## భారత్‌లో ఎఐ పురోభివృద్ధి చరిత్రగా నిలుస్తుంది

## ఇండియా ఏఐ ఇంపాక్ట్ సదస్సు లో ప్రధాని మోడీ



**న్యూఢిల్లీ :** ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సామర్థ్యం మన ఆలోచనలకు అందనంత దూరంలో ఉందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. ఏఐ వినియోగం చట్టబద్ధంగా, పునఃసమీక్షించేలా ఉండాలని చెప్పారు. దేశ రాజధాని ఢిల్లీలో జరుగుతున్న 'ఇండియా ఏఐ ఇంపాక్ట్ సదస్సు' లో గురువారం ప్రధాని ప్రసంగించారు. మానవ అభివృద్ధిలో ఏఐ కీలక భూమిక పోషిస్తోందని ప్రధాని తెలిపారు. మేకిన్ ఇండియా, భారత ఆవిష్కరణ సామర్థ్యాన్ని ఈ సదస్సు చాటుతోందని పేర్కొన్నారు. ప్రపంచంలో ఆరోవంతు జనాభా భారత్‌లోనే ఉందని, కొత్త సాంకేతికతను అందిపుచ్చుకుంటోందని చెప్పారు. కృత్రిమ మేథను ఉపయోగించుకోవడంలో దేశ యువత ఆసక్తి కనబరుస్తోందని తెలిపారు. భారత్‌లో ఏఐ పురోభివృద్ధి ఒక చరిత్రగా నిలుస్తుందన్నారు. కృత్రిమ మేథకు పరివర్తన శక్తి ఉందని ప్రధాని చెప్పారు. దాన్ని దుర్వినియోగం చేస్తే విధ్వంసానికి దారితీస్తుందని, అదే సద్వినియోగం చేసుకుంటే పరిష్కారాలు చూపుతుందని అన్నారు. మనుషులు, సాంకేతికత కలిసి అభివృద్ధి పయనం సాగించే శకంలో మనం ఉన్నామని తెలిపారు. భవిష్యత్తులో ఏఐ ఏం చేయగలదో కాదు.. ప్రస్తుతం కృత్రిమ మేథను ఉపయోగించి మనం ఏం చేయగలమ నేదే అసలు ప్రశ్న అని అన్నారు. ప్రజా సంక్షేమం, శ్రేయస్సే ఏఐకి మన బెంచ్‌మార్క్‌లు అని, మానవ కేంద్రీకృత ఏఐ నిర్మాణం మన లక్ష్యం అవ్వాలని ప్రధాని అన్నారు. కృత్రిమ మేథ మనలను శాసించకూడదని, మనమే ఏఐని శాసించాలని మోదీ చెప్పారు. కృత్రిమ మేథ వినియోగంలో 'మానవ్ విజన్' ఉండాలని ప్రధాని మోదీ ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ విజన్ అర్థం, ఫ్రేమ్‌వర్క్ అని ఆయన వివరించారు.

# డిజిటల్ రంగంలో భారత్ విప్లవాత్మక మార్పులు

## కొత్త ఆవిష్కరణలు ఆర్థిక వ్యవస్థ వృద్ధికి తోడ్పాటు

## ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్‌లో టెక్ దిగ్గజాల వెల్లడి

## విశాఖ మీదుగా ఐఐటి ఖరగ్‌పూర్‌కు వెళ్లేవాడిని

## అదే విశాకలో ఇప్పుడు గూగుల్ సెంటర్ ఏర్పాటు చేస్తున్నాం

## ఏఐ సదస్సులో గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్



**న్యూఢిల్లీ :** డిజిటల్ రంగంలో భారత్ విప్లవాత్మక మార్పులు సాధిస్తోందని, ఏఐ కేంద్రంగా మారుతోందని పలుదేశాల ప్రతినిధులు ప్రశంసించారు. ప్రపంచంలోనే అతిపెద్ద కృత్రిమ మేధ సదస్సుకు భారత్ వేదికైంది. దిల్లీలోని భారత మండపంలో జరుగుతోన్న 'ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమిట్'లో 118 దేశాలు పాల్గొన్నాయి. గురువారం జరిగిన సదస్సు అధికారిక ప్రారంభ కార్యక్రమంలో పలువురు దేశాధినేతలు, టెక్ దిగ్గజాలు పాల్గొని కీలక ప్రసంగం చేశారు. కొత్త ఆవిష్కరణలు ఆర్థిక వ్యవస్థను వృద్ధి పథంలో నడిపిస్తాయి. ఏఐ నిర్మాణం అందరికీ చాలా ఉపయోగంగా ఉంటుంది. భారత్‌ను సందర్శించిన ప్రతిసారీ మార్పుల వేగం చూసి ఆశ్చర్యపోతున్నా. విద్యార్థిగా ఉన్నప్పుడు ఐఐటీ ఖరగ్‌పూర్‌కు విశాఖ మీదుగా వెళ్లేవాడిని. అదే విశాఖ తీరంలో ఇప్పుడు గూగుల్ ఫుల్ స్టాక్ ఏఐ హబ్ ఏర్పాటవుతోంది' అని గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్ తెలిపారు. డిజిటల్ రంగంలో భారత్ విప్లవాత్మక మార్పులు సాధిస్తోంది. గతంలో భారత్‌లో బ్యాంకు ఖాతా తెరవాలంటే సమస్యగా ఉండేది. ప్రస్తుతం ఎలాంటి పత్రాలు లేకుండానే బ్యాంకు ఖాతా తెరవగలుగుతున్నారు. ఫోన్‌లోనే బ్యాంకు ఖాతా తెరిచే సౌలభ్యం వచ్చింది. 140 కోట్ల మంది ప్రజలకు భారత్ డిజిటల్ ఐడెంటిటీ తీసుకొచ్చింది. ఆవిష్కరణల పథంలో అందరూ కలిసి ముందుకు సాగాలి. ప్రతినెలా 20 బిలియన్ల డిజిటల్ లావాదేవీలు జరుగుతున్నాయి. 500 మిలియన్ల మందికి డిజిటల్ హెల్త్ ఐడీలు ఇచ్చారని ఫ్రాన్స్ అధ్యక్షుడు మెక్రాన్ ప్రశంసించారు. ఏఐ కృత్రిమమైనది కాదు.. వాస్తవమైనదని టాటా గ్రూప్ ఛైర్మన్ చంద్రశేఖరన్ వ్యాఖ్యానించారు. ఏఐ సదస్సులో పాల్గొనడం గౌరవంగా భావిస్తున్నట్లు వెల్లడించారు. డిజిటల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్యక్రమాలకు భారత్ సాక్షిగా నిలుస్తోంది. 140 కోట్ల మంది ప్రజలతో అతిపెద్ద డిజిటల్ ఐడెంటిటీ వ్యవస్థ కలిగిఉంది. ప్రపంచంలో జరిగే వాటిలో భారత్ నుంచే సగం డిజిటల్ లావాదేవీలు ఉన్నాయి. భారత్‌ను ఏఐ కేంద్రంగా ప్రధాని తీర్చిదిద్దుతున్నారు. సెమీకాన్ ఇండియా, ఇండియా ఏఐ మిషన్‌లో భాగంగా సాంకేతికత అభివృద్ధి జరుగుతోంది. ఏఐ నైపుణ్య శిక్షణలో భారత్ పురోభివృద్ధి సాధిస్తోందన్నారు. గత దశాబ్దకాలంగా ఏఐ వేగంగా ముందుకెళ్తోంది. అతి త్వరలోనే మనుషులు చేసే అత్యంత క్లిష్టమైన పనులను ఏఐ మోడళ్లు సులువుగా పూర్తి చేసే రోజులు రానున్నాయి. ఏఐతో అవకాశాలతో పాటు సవాళ్లూ ఉన్నాయి. ఆ సవాళ్లను పరిష్కరించడంలో భారత్ కీలక పాత్ర పోషించనుందని ఆంథ్రోపిక్ సీఈఓ డారియో అమోడెయ్ పేర్కొన్నారు.

# ఉచిత పథకాలపై మరోమారు సుప్రీం సీరియస్

## ప్రజల సొమ్మును దుబారా చేయడంపై ఆగ్రహం

## పేదలకు విద తదితర కనీస అవసరాలు కల్పించాల్సిందే

## చీఫ్ జస్టిస్ సూర్యకాంత్ ధర్మాసనం వ్యాఖ్యలు



**న్యూఢిల్లీ :** దేశంలో రాజకీయ పార్టీలు అందిస్తున్న ఉచిత పథకాలపై సుప్రీంకోర్టు మరోసారి తీవ్రస్థాయిలో స్పందించింది. తమిళనాడు విద్యుత్ పంపిణీ సంస్థకు సంబంధించిన కేసు విచారణ సందర్భంగా జస్టిస్ సూర్యకాంత్ ధర్మాసనం చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు దేశవ్యాప్తంగా చర్చనీయాంశ మయ్యాయి. ఉచిత పథకాల వల్ల దేశ ఆర్థికాభివృద్ధి కుంటుపడుతుందని కోర్టు హెచ్చరించింది. తమిళనాడులో ఉచిత విద్యుత్ సరఫరా, ఆర్థిక స్థితిగతులపై విచారణ చేపట్టిన కోర్టు, విద్యుత్ పంపిణీ సంస్థకు నిధులు ఎక్కడి నుండి వస్తున్నాయో వివరించాలని ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసింది. దీనిపై పూర్తి వివరాలతో అఫిడవిట్ దాఖలు చేయాలని కోరింది. పేదలకు విద్య, కనీస అవసరాలు కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని కోర్టు అంగీకరించింది. అయితే, పెద్ద పెద్ద భూస్వాములకు కూడా ఉచిత విద్యుత్ అందించడంపై అభ్యంతరం వ్యక్తం చేసింది. 'సౌకర్యం కావాలనుకున్నప్పుడు డబ్బులు చెల్లించాలి కదా! పెద్ద భూస్వాములు ఉచితం అని అనవసరంగా లైట్లు, మెషీన్లు వాడుతున్నారు' అని జస్టిస్ సూర్యకాంత్ వ్యాఖ్యానించారు. ఎన్నికలకు ముందే ఉచిత పథకాలను ప్రకటించే సంస్కృతిపై కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. రాజకీయ పార్టీలు, సామాజికవేత్తలు తమ సిద్ధాంతాలను పునరాలోచించుకోవాల్సిన అవసరం ఉందని హితవు పలికింది. ప్రభుత్వం ఇచ్చే ఉచితాల వెనుక ఉన్నది ప్రజల కష్టార్జితమైన పన్నుల సొమ్ము అని కోర్టు గుర్తు చేసింది. రాష్ట్రాలు అప్పుల్లో ఉన్నప్పటికీ ఉచిత పథకాలు ఇవ్వడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించింది. రాష్ట్రాలు వసూలు చేసే ఆదాయంలో కనీసం 25 శాతాన్ని రాష్ట్ర అభివృద్ధికి, మౌలిక సదుపాయాల కల్పనకు ఎందుకు ఉపయోగించకూడదని ధర్మాసనం సూటిగా ప్రశ్నించింది.

అంతేకాదు, 'ఉచితాలు ఎన్నాళ్లు కొనసాగుతాయి?' అన్న సుప్రీంకోర్టు ప్రశ్న ఇప్పుడు అన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు సవాలుగా మారింది. సంక్షేమం పేరుతో ఆర్థిక క్రమశిక్షణను విస్మరిస్తే భవిష్యత్తులో తీవ్ర పరిణామాలు తప్పవని అత్యున్నత న్యాయస్థానం పరోక్షంగా హెచ్చరించింది.

# జింబాబ్వే ఏకంగా టాప్‌లోకి




టీ20 ప్రపంచకప్‌లో సంచలన ప్రదర్శనతో జింబాబ్వే జట్టు అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. ముఖ్యంగా టీ20 ప్రపంచకప్ 2026లో ఆ జట్టు వరుస విజయాలతో బలమైన పోటీదారుగా ఎదుగుతోంది. గ్రూప్ దశలో అంచనాలను తారుమారు చేస్తూ ముందుకు దూసుకెళుతున్న జింబాబ్వే తాజాగా మరో కీలక విజయాన్ని ఖాతాలో వేసుకుంది. కొలంబోలోని ఆర్. ప్రేమదాస స్టేడియం వేదికగా జరిగిన గ్రూప్ మ్యాచ్‌లో శ్రీలంక క్రికెట్ జట్టును జింబాబ్వే 6 వికెట్ల తేడాతో ఓడించింది. ముందుగా బ్యాటింగ్ చేసిన శ్రీలంక 20 ఓవర్లలో 7 వికెట్లకు 178 పరుగులు చేసింది. ఆ తర్వాత లక్ష్యాన్ని ఛేదించేందుకు దిగిన జింబాబ్వే క్రికెట్ జట్టు చక్కటి బ్యాటింగ్‌తో చివరి ఓవర్ వరకు పోరాడి విజయాన్ని అందుకుంది. ఈ విజయానికి ప్రధాన కారణం జింబాబ్వే కెప్టెన్ సికందర్ రజా అద్భుత ఇన్నింగ్స్. అతడి దూకుడైన 45 పరుగులతో జట్టుకు బలమైన ఆధారం ఇచ్చారు. అలాగే బ్రియన్ బెన్నెట్ అజేయంగా 63 పరుగులు చేసి మ్యాచ్‌ను ముగించాడు. ఈ ఇద్దరి భాగస్వామ్యం మ్యాచ్ మలుపుతిప్పింది. ఈ గెలుపుతో జింబాబ్వే గ్రూప్-బిలో అగ్రస్థానంలో నిలిచి సూపర్-8 దశకు చేరుకునే అవకాశాలను మరింత బలపరుచుకుంది. ఇదే సమయంలో ముందుగా మాజీ ఛాంపియన్ అయిన ఆస్ట్రేలియా జాతీయ క్రికెట్ జట్టుపై సంచలన విజయం సాధించడం జింబాబ్వే ఆత్మవిశ్వాసాన్ని పెంచింది. ఆ మ్యాచ్‌లో 23 పరుగుల తేడాతో గెలిచి ప్రపంచ క్రికెట్‌కు షాక్ ఇచ్చింది.

ప్రస్తుతం జింబాబ్వే దృష్టి తదుపరి మ్యాచ్‌పై నిలిచింది. ఐర్లాండ్ జాతీయ క్రికెట్ జట్టుపై విజయం సాధిస్తే సూపర్-8 దశలో స్థానం ఖాయం అవుతుంది. అదే సమయంలో ఆస్ట్రేలియా టోర్నమెంట్‌కు వీడ్కోలు పలకాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. మ్యాచ్‌కు ముందు మాట్లాడిన రజా, తదుపరి మ్యాచ్‌లో గెలుపు అత్యంత కీలకమని స్పష్టం చేశారు. గత విజయాలన్నీ మరిచిపోయి, కొత్త మ్యాచ్‌ను కొత్తగా ప్రారంభించాల్సిందేనని చెప్పారు. అంచనాలను మించిన ప్రదర్శనతో జింబాబ్వే ఈ టోర్నమెంట్‌లో డార్క్ హార్స్‌గా మారింది. ఇదే జోరు కొనసాగిస్తే సెమీఫైనల్ అవకాశాలు కూడా దూరంలో లేవని క్రికెట్ విశ్లేషకులు భావిస్తున్నారు.

# చెమటోడ్చి గెలిచారు




2026 ఐసీసీ టీ20 ప్రపంచకప్ గ్రూప్ దశను టీమిండియా అజేయంగా ముగించింది. అహ్మదాబాద్‌లోని నరేంద్రమోదీ స్టేడియం వేదికగా జరిగిన చివరి గ్రూప్ మ్యాచ్‌లో నెదర్లాండ్స్‌పై భారత్ 17 పరుగుల తేడాతో గెలుపొందింది. ఈ విజయంతో టీమిండియా గ్రూప్ స్టేజ్‌లో ఒక్క ఓటమి కూడా లేకుండా సూపర్ 8 రౌండ్‌కు దూసుకెళ్లింది. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ చేసిన టీమిండియాకు ఆరంభంలోనే ఎదురుదెబ్బ తగిలింది. స్టార్ ఓపెనర్ అభిషేక్ శర్మ తన వైఫల్యాల పరంపరను కొనసాగిస్తూ వరుసగా మూడో మ్యాచ్‌లోనూ డక్ అవుట్ అయ్యాడు. మరో ఓపెనర్ ఇషాన్ కిషన్ కూడా అనూహ్యంగా బౌల్డ్ అయ్యాడు. ఈ దశలో కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్(34 పరుగులు) తిలక్ వర్మ (31 పరుగులు) ఇన్నింగ్స్‌ను ముందుకు నడిపించారు. తిలక్ అవుటైన తర్వాత క్రీజులోకి వచ్చిన శివమ్ దూబే మొదట్లో ఆచి తూచి ఆడి, ఆ తర్వాత గేర్ మార్చి నెదర్లాండ్స్ బౌలర్లపై విరుచుకుపడ్డాడు. కేవలం 25 బంతుల్లోనే తన అర్ధశతకాన్ని పూర్తి చేసుకున్నాడు. మొత్తం 31 బంతులు ఎదుర్కొని నాలుగు ఫోర్లు, ఆరు సిక్సర్లతో 66 పరుగులు చేసి జట్టుకు భారీ స్కోరు అందించడంలో కీలక పాత్ర పోషించాడు. చివర్లో హార్దిక్ పాండ్యా కూడా సిక్సర్లతో మెరుపులు మెరిపించాడు. నిర్ణీత 20 ఓవర్లలో భారత్ ఆరు వికెట్ల నష్టానికి 193 పరుగులు చేసింది. 194 పరుగుల లక్ష్య ఛేదనకు దిగిన నెదర్లాండ్స్ విజయం కోసం చివరి వరకు పోరాడింది. నిర్ణీత 20 ఓవర్లలో ఏడు వికెట్ల నష్టానికి 176 పరుగులు చేసి 17 పరుగుల తేడాతో ఓటమి పాలైంది. భారత బౌలింగ్ విభాగం ఈ మ్యాచ్‌ను ఒక ప్రాక్టీస్ మ్యాచ్‌గా ఉపయోగించుకుంది. బౌలర్లను మార్చి మార్చి ఉపయోగించుకోవడం వల్ల మ్యాచ్ చివరి వరకు వెళ్ళింది. భారత బౌలర్లలో వరుణ్ చక్రవర్తి మూడు వికెట్లు తీయగా, శివమ్ దూబే రెండు వికెట్లు సాధించాడు. జస్ప్రీత్ బుమ్రా ఒక వికెట్



పడగొట్టాడు. అయితే, ఈ మ్యాచ్‌లో టీమిండియాకు కొన్ని లోపాలు కనిపించాయి. ఓపెనర్లు ఇద్దరూ త్వరగా పెవిలియన్ చేరడం ఆందోళన కలిగించింది. అక్షర్ పటేల్‌ను పక్కన పెట్టి జట్టులోకి తీసుకున్న వాషింగ్టన్ సుందర్ ఒక వికెట్ కూడా తీయకుండా నాలుగు ఓవర్లలో 36 పరుగులు ఇచ్చాడు. హార్దిక్ పాండ్యా మూడు ఓవర్లలో 40 పరుగులు ఇచ్చాడు. శివమ్ దూబే రెండు వికెట్లు తీసినప్పటికీ, మూడు ఓవర్లలో 35 పరుగులతో 11.67 ఎకానమీతో బౌలింగ్ చేశాడు. సుమారు మూడు క్యాచ్‌లు కూడా డ్రాప్ అయ్యాయి. ఇలాంటి చిన్న జట్టుపైనే ఈ గణాంకాలు ఉంటే, సూపర్ 8లో దక్షిణాఫ్రికాతో తలపడనున్న మ్యాచ్ ఎలా ఉంటుందో చూడాలి. టీమిండియా సూపర్ 8కు ముందు ఈ లోపాలను సరిదిద్దుకోవాల్సిన అవసరం ఉందని క్రికెట్ నిపుణులు అంటున్నారు.

# జద్రాన్ ధనాధన్.. కెనడాను చిత్తుచేసిన ఆఫ్ఘాన్



చెన్నై : పొట్టి ప్రపంచకప్‌ను ఆఫ్ఘానిస్థాన్ భారీ విజయంతో ముగించింది. భారీ అంచనాలతో టోర్నీ బరిలోకి దిగిన ఆ జట్టు న్యూజిలాండ్, దక్షిణాఫ్రికాతో ఓడి టోర్నీ నుంచి నిష్క్రమణకు గురైనా ఆఖరి రెండు మ్యాచ్‌లు గెలుచుకుని ఓదార్పు విజయాలనందుకుంది. గ్రూప్-డీలో భాగంగా కెనడాతోచెన్నైలో జరిగిన తమ చివరి లీగ్ మ్యాచ్‌లో రషీద్ ఖాన్ సేన.. కెనడాపై 82 పరుగుల భారీ తేడాతో గెలిచింది. 'మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్' ఇబ్రహీం జద్రాన్ (56 బంతుల్లో 95 నాటౌట్, 7 ఫోర్లు, 5 సిక్సలు) తృటిలో శతకాన్ని మిస్ చేసుకున్నా ఆ జట్టు భారీ స్కోరు సాధించడంలో కీలకపాత్ర పోషించాడు. జద్రాన్ మెరుపులతో ఆఫ్ఘాన్ 20 ఓవర్లకు 4 వికెట్లు మాత్రమే కోల్పోయి 200 రన్స్ చేసింది. సెదికుల్లా (44), ఓపెనర్ రహ్మానుల్లా గుర్బాజ్ (30) అతడికి అండగా నిలిచారు. భారీ ఛేదనలో కెనడా 33 పరుగులకే 3 కీలక వికెట్లు కోల్పోయి ఆ తర్వాత ఏ దశలోనూ లక్ష్యం వైపుగా సాగలేదు. ఆఫ్ఘాన్ బౌలర్లు క్రమం తప్పకుండా వికెట్లు తీయడంతో ఆ జట్టు 118/8కే పరిమితమైంది. హర్ష్ ఠాకర్ (30) టాప్ స్కోరర్. ఈ ప్రపంచకప్‌లో కెనడా ఆడిన నాలుగు మ్యాచ్‌ల్లో నాలుగూ ఓడింది.

# టీమిండియాకు సెహ్వాగ్ వార్నింగ్



ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026 టోర్నీలో వరుస విజయాలతో జోరు మీదున్న టీమిండియాను మాజీ డాషింగ్ ఓపెనర్ వీరేంద్ర సెహ్వాగ్ హెచ్చరించాడు. సూపర్-8 దశలో అసలు సిసలు సవాల్ ఎదురువుతుందని తెలిపాడు. ఇప్పటి వరకు టీమిండియాకు గట్టి పోటీ ఎదురవ్వలేదని, బౌలింగ్ విభాగం బలహీనంగా కనిపిస్తుందన్నాడు. బౌలింగ్‌పై తక్షణ సమీక్ష చేయాలని సూచించారు. నెదర్లాండ్స్‌తో బుధవారం జరిగిన మ్యాచ్‌లో టీమిండియా 17 పరుగుల తేడాతో విజయం సాధించి అజేయంగా సూపర్-8కు చేరిన సంగతి తెలిసిందే. అయితే ఈ మ్యాచ్‌లో నెదర్లాండ్స్ 176 పరుగులు చేయడం భారత బౌలింగ్ బలహీనతను బయటపెట్టిందని వీరేంద్ర సెహ్వాగ్ అభిప్రాయపడ్డాడు.'ఇప్పటి వరకు భారత్‌కు అసలైన సవాలు ఎదురవ్వలేదు. తొలి మ్యాచ్‌లో తడబడినా.. తర్వాత నిలకడైన ఆటతీరు కనబరిచింది. అసలైన పరీక్ష సూపర్ 8 దశలోనే ఎదురుకానుంది. నెదర్లాండ్స్‌తో మ్యాచ్‌లో భారత్ 193 పరుగులు చేసినా.. 176 పరుగులు సమర్పించుకుంది. బలమైన బ్యాటింగ్ లైనప్ కలిగిన జట్టు బౌలింగ్ విభాగంపై ఫోకస్ పెట్టాలి. బౌలింగ్ విభాగం బలోపేతం చేయడంపై సమాలోచనలు చేయాలి. అభిషేక్ శర్మ, శివమ్ దూబే వంటి పార్ట్‌టైమ్ బౌలర్లను పెద్ద జట్లపై వాడటం ప్రమాదం. వారు ఒక ఓవర్‌లో 15 పరుగులు ఇస్తే మ్యాచ్ మూమెంటమ్ మారిపోతుంది. కాబట్టి భారత్ ఎట్టి పరిస్థితుల్లో ఇలాంటి రిస్కులు తీసుకోకూడదు.'అని వీరేంద్ర సెహ్వాగ్ సూచించాడు. నెదర్లాండ్స్‌తో జరిగిన చివరి లీగ్ మ్యాచ్‌లో భారత్ ఏడుగురు బౌలర్లను ఉపయోగించింది. ప్రధాన బౌలర్లు బుమ్రా, అర్ష్‌దీప్ సింగ్, వరుణ్ చక్రవర్తి 9 ఓవర్లలో 53 పరుగులు ఇవ్వగా.. ఇతర బౌలర్లు 11 ఓవర్లలో ఏకంగా 123 పరుగులు సమర్పించుకున్నారు. ఇది ఆందోళన కలిగిస్తోంది. అయితే మ్యాచ్ అనంతరం ఈ వ్యవహారంపై సూర్యకుమార్ యాదవ్ స్పందించాడు. మంచు ప్రభావం కారణంగా తమ బౌలర్లు పరుగులిచ్చుకున్నారని వెనకేసుకొచ్చాడు. సూపర్ 8 దశకు ముందు అందరికీ బౌలింగ్ ప్రాక్టీస్ కల్పించాలనే ఉద్దేశంలో బౌలింగ్ చేయించామని వివరణ ఇచ్చాడు. సూపర్ 8 దశలో టీమిండియా తమ తొలి పోరును పటిష్టమైన సౌతాఫ్రికాతో ఆదివారం అహ్మదాబాద్ వేదికగా ఆడనుంది.

# ఇటలీపై వెస్టిండీస్ విజయం

## వరుసగా నాలుగో విజయం నమోదు



టీ20 వరల్డ్?కప్?లో వెస్టిండీస్ మరో విజయం ఖాతాలో వేసుకుంది. గ్రూప్ స్టేజ్?లో భాగంగా ఇటలీతో జరిగిన మ్యాచ్?లో విండీస్ 42 పరుగుల తేడాతో నెగ్గింది. దీంతో వెస్టిండీస్ అజేయంగా గ్రూప్ స్టేజ్?ను ముగించింది. బౌలింగ్?లో ఫర్వాలేదనిపించిన ఇటలీ, బ్యాటింగ్?లో తేలిపోవడంతో మూడో ఓటమితో టోర్నీ నుంచి నిష్క్రమించింది. 166 పరుగుల ఛేదనలో ఇటలీ 18 ఓవర్లలో 123 పరుగులకు ఆలౌట్ అయ్యింది. విండీస్ బౌలర్లలో షమర్ జోసెఫ్ 4, మ్యాథ్యూ ఫోర్డ్ 3, గుడకేష్ మోటి 2, అకీల్ హొసెన్ 1 వికెట్ దక్కించుకున్నారు. అంతకుముందు బ్యాటింగ్ చేసిన వెస్టిండీస్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 165 పరుగులు చేసింది. షాయ్ హోప్ (75 పరుగులు, 46 బంతుల్లో; 6x4, 4x6) హాఫ్ సెంచరీతో ఆకట్టుకున్నాడు. చివర్లో రూథర్?ఫోర్డ్ (24 పరుగులు, 15 బంతుల్లో), మ్యాథ్యూ ఫోర్డ్ (16 పరుగులు, 8 బంతుల్లో) ఫర్వాలేదనిపించారు. ఇటలీ బౌలర్లలో కలుగమానే, బెన్ మనెంటి చెరో 2, అలీ హసన్, థామస్ డ్రాకా చెరో 1 వికెట్ దక్కించుకున్నారు. కాగా, సూపర్ హాఫ్ సెంచరీతో అదరగొట్టిన షాయ్ హోప్?కు 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు లభించింది. ఈ మ్యాచ్?లో విండీస్ క్రికెటర్ షమర్ జోసెఫ్ అరుదైన ఘనత సాధించాడు. బౌలింగ్?లో నాలుగు వికెట్లు దక్కించుకోవడమే కాకుండా నాలుగు క్యాచ్?లు పట్టాడు. బౌలింగ్?లో మనెంటి, గ్రాంట్, థామస్, అలీ హసన్? వికెట్ల కూల్చాడు. ఇక ఫీల్డింగ్?లో ఆంథనీ మోస్క, సయ్యద్ నఖ్వీ, జేజే స్మట్స్, గియన్ ఇచ్చిన క్యాచ్?లు పట్టాడు. టీ20 వరల్డ్?కప్? హిస్టరీలో సింగిల్ మ్యాచ్?లో నాలుగు వికెట్లు పడగొట్టి, నాలుగు క్యాచ్?లు పట్టిన తొలి క్రికెటర్?గా రికార్డు నెలకొల్పాడు. ఇలా పొట్టి కప్పు చరిత్రలో మునుపెన్నడూ జరగలేదు.తాజా విజయంతో గ్రూప్ సీలో వెస్టిండీస్ టాప్?లో నిలిచింది. గ్రూప్ దశలో నాలుగింట నాలుగు విజయాలతో అగ్రస్థానంలో ఉంది. ఇక ఇప్పటికే సూపర్ 8కు అర్హత సాధించిన వెస్టిండీస్ తదుపరి మ్యాచ్? ఫిబ్రవరి 23న జింబాబ్వేతో ఆడనుంది.

# రెండో టీ20లో ఆసీస్ విజయం

## భారత మహిళల ఆస్ట్రేలియా పర్యటన




ఆస్ట్రేలియా పర్యటనలో రెండో టీ20లో భారత్ మహిళల జట్టుకు ఓటమి ఎదురైంది. మూడు టీ20ల సిరీస్?లో భాగంగా కాన్?బెర్రా వేదికగా గురువారం జరిగిన రెండో మ్యాచ్?లో ఆస్ట్రేలియా 19 పరుగుల తేడాతో విజయం సాధించింది. 164 పరుగుల ఛేదనలో టీమ్ఇండియా ఓవర్లన్నీ ఆడి 9 వికెట్లు కోల్పోయి 144 పరుగులే చేసింది. కెప్టెన్ హర్మన్?ప్రీత్ కౌర్ (36 పరుగులు) టాప్ స్కోరర్. ఆసీస్ బౌలర్లలో అష్లీ గార్డ్?నర్ 3, కిమ్ గార్త్, అనబెల్ సుదర్లాండ్, సోఫీ తలో 2 వికెట్లు దక్కించుకున్నారు. ఛేదనను భారత్ ఘనంగానే ఆరంభించింది. ఓపెనర్లు షఫాలీ వర్మ (29 పరుగులు, 23 బంతుల్లో), స్మృతి మంధాన (31 పరుగులు, 24 బంతుల్లో) మంచి ఆరంభమే ఇచ్చారు. తొలి వికెట్?కు ఈ ఇద్దరూ 50 పరుగులు జోడించారు. అయితే 6.4 వద్ద షఫాలీని సోఫీ ఔట్ చేసి ఆసీస్?కు బ్రేక్ ఇచ్చింది. ఆ తర్వాత కాసేపటికే జెమిమా రోడ్రిగ్స్ (4 పరుగులు) స్వల్ప స్కోర్?కే పెవిలియన్ చేరింది. 10వ ఓవర్లో స్మృతి కూడా ఔట్ కావడంతో భారత్ సమం ఇన్నింగ్స్ ముగిసేలోపు 71 పరుగులకే మూడు వికెట్లు కోల్పోయింది. ఈ దశలో కెప్టెన్ హర్మన్ బాధ్యతగా ఆడింది. రిచా ఘోష్ (19 పరుగులు) ?తో కలిసి భాగస్వామ్యం నిర్మించే ప్రయత్నం చేసింది. ఈ ఇద్దరు మరో వికెట్ పడకుంగా జాగ్రత్తగా ఆడుతూ జట్టును విజయం దిశగా నడిపించారు. దీంతో 16 ఓవర్లు ముగిసే సరికి టీమ్ఇండియా 123-3 తో నిలిచింది. హర్మన్, రిచా ఉండడంతో భారత్ విజయంపై ధీమాగా ఉంది. అప్పటికి భారత్ విజయానికి 4 ఓవర్లలో 44 పరుగులు కావాలి. 17వ ఓవర్లో మూడో బంతికి హర్మన్ ఫోర్ బాదడంతో పార్ట్?నర్?షిప్ 50 పరుగులు కంప్లీట్ అయ్యింది. ఆ తర్వాతే ఆసీస్ గేరు మార్చింది. వరుస వికెట్లు తీసి భారత్?ను తీవ్రంగా దెబ్బకొట్టింది. అదే ఓవర్ ఐదో బంతికి హర్మన్?ను కిమ్ గార్త్ ఔట్ చేసింది. ఆ తర్వాత చివరి మూడు ఓవర్లలో 37 పరుగులు కావాలి. అయితే 18వ ఓవర్లో 3 పరుగులే రావడమే కాకుండా భారత్ రిచా, దీప్తి వికెట్లు కోల్పోయింది. దీంతో భారత్ ఓటమి దాదాపు ఖరారైపోయింది. ఆ తర్వాత 19వ ఓవర్లో రెండు, 20వ ఓవర్లో 1 వికెట్ పడింది. చివరి రెండు బంతులకు సిక్స్, ఫోర్ బాదిన క్రాంతి గౌడ్ ఓటమి అంతరాన్ని తగ్గించింది. తొలుత బ్యాటింగ్ చేసిన ఆసీస్ మహిళల జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 163 పరుగులు చేసింది. ఓపెనర్ జార్జియా వోల్ (88 పరుగులు) సూపర్ హాఫ్ సెంచరీతో మెరిసింది. బెత్ మూనీ (46 పరుగులు) రాణించింది. టీమ్ఇండియా బౌలర్లలో అరుంధతి రెడ్డి 2, రేణుకా సింగ్ ఠాకూర్ 1 వికెట్ పడగొట్టారు. తాజా విజయంతో మూడు టీ20ల సిరీస్?ను ఆసీస్ 1- 1తో సమం చేసింది. కాగా, తొలి టీ20లో విజయం సాధించిన టీమ్ఇండియా, రెండో మ్యాచ్?లోనూ నెగ్గి మరో మ్యాచ్ మిగిలుండగానే సిరీస్? పట్టేయాలని భావించింది. కానీ అనూహ్యంగా ఓటమిపాలైంది. ఇక ఇరుజట్ల మధ్య సిరీస్ డిసైడర్ మూడో మ్యాచ్ ఈనెల 21న జరగనుంది. ఈ మ్యాచ్?కు ఆడిలైడ్ ఓవల్ మైదానం వేదిక కానుంది.




# విశ్వక్‌సేన్ డైరెక్షన్‌లో కల్ట్

మాస్ కా దాస్ విశ్వక్ సేన్ మరోసారి మెగా ఫోన్ పట్టాడు. విశ్వక్ స్వీయ దర్శకత్వంలో రాబోతున్న చిత్రం 'కల్ట్' . 'ఫలక్‌నుమా దాస్', 'దాస్ కా దమ్కీ' వంటి సినిమాల తర్వాత ఆయన దర్శకత్వం వహిస్తున్న చిత్రం కావడంతో సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ చిత్రం ఎంతో ఉత్కంఠభరితంగా, సాహసోపేత మైన కథాంశంతో ఉండబోతుందని తెలుస్తుంది. మరోవైపు ఈ సినిమా ద్వారా ఏకంగా 40 మంది కొత్త నటీనటులను వెండితెరకు పరిచయం చేస్తున్నట్లు తెలుస్తుంది. ఇందులో గాయత్రి భరద్వాజ్ కథానాయికగా నటిస్తున్నట్లు సమాచారం. వియత్నాంలో జరిగిన నిజ జీవిత సంఘటనల ఆధారంగా, నేటి కాలపు యువతను ఆకట్టుకునేలా ఒక కొత్త తరహా కథను విశ్వక్ సేన్ స్వయంగా రాసి తెరకెక్కించినట్లు తెలుస్తుంది. ఇప్పటికే విడుదలైన ఈ చిత్ర పోస్టర్లు మరియు ప్రచార చిత్రాలు సినిమాపై భారీ అంచనాలను పెంచాయి. అయితే తాజాగా ఈ సినిమా టీజర్‌ను ఫిబ్రవరి 21న విడుదల చేయబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఈ చిత్రానికి 'కేజీఎఫ్' ఫేమ్ రవి బస్రూర్ సంగీతాన్ని అందిస్తుండగా, ప్రముఖ దర్శకుడు తరుణ్ భాస్కర్ సంభాషణలు రాస్తుండటం విశేషం. సందీప్ కాకర్ల మరియు కరాటే రాజు నిర్మిస్తున్న ఈ చిత్రాన్ని తెలుగుతో పాటు హిందీ, ఇంగ్లీష్, జపనీస్ మరియు స్పానిష్ వంటి అంతర్జాతీయ భాషల్లో కూడా విడుదల చేసేందుకు సిద్ధమవుతున్నారు.



# ప్రియాంక చోప్రా కాన్ఫిడెన్స్ లెవెల్ ఇది!

సూపర్ స్టార్ మహేష్ బాబు కథానాయకుడిగా ప్రపంచ సినీ దిగ్గజాలు మెచ్చిన డైరెక్టర్ రాజమౌళి అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిస్తున్న పాన్ వరల్డ్ మూవీ -వారణాసి-. గ్లోబల్ బ్యూటీ ప్రియాంక చోప్రా హీరోయిన్‌గా నటిస్తుండగా కీలక పాత్రల్లో మలయాళ స్టార్ హీరో పృథ్వీరాజ్ సుకుమారన్ విలన్‌గా, మహేష్ తండ్రిగా ప్రకాష్ రాజ్ నటిస్తున్నారు. సినిమాలోని కీలక ఘట్టమైన రాయాయణ యుద్ధ కాండలో హనుమంతుడిగా మ్యాడీ మాధవన్ కనిపించనున్నాడని వార్తలు షికారు చేస్తున్నాయి. అయితే దీనిపై టీమ్ నుంచి ఇంత వరకు ఎలాంటి ప్రకటన రాలేదు. అంతే కాకుండా మరి కొన్ని కీలక పాత్రల్లో క్రేజీ స్టార్లు కూడా నటించే అవకాశం ఉందని, వారు ఎవరన్నది త్వరలోనే జక్కన్న అధికారికంగా ప్రకటిస్తారని ఇన్ సైడ్ టాక్. ప్రస్తుతం ఈ మూవీ షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. కీలక ఘట్టాల చిత్రీకరణ చేస్తున్నారు. ఇదిలా ఉంటే 2019లో వచ్చిన -ది స్కై ఈజ్ పింక్- తరువాత బాలీవుడ్ సినిమాలకు గుడ్ బై చెప్పిన ప్రియాంక మళ్లీ ఇన్నేళ్ల విరామం తరువాత తిరిగి టాలీవుడ్ మూవీ -వారణాసి-తో ఇండియన్ మూవీస్‌లో రీఎంట్రీ ఇస్తోంది. హాలీవుడ్ సినిమాల్లో నటించి గ్లోబల్ లెవెల్లో క్రేజ్‌ని సొంతం చేసుకుని గ్లోబల్ బ్యూటీగా పాపులర్ అయిన ప్రియాంక చోప్రా .. జక్కన్న మూవీతో రీఎంట్రీ ఇవ్వడానికి పెద్ద రీజనే ఉందట. రీసెంట్‌గా ఓ ఇంటర్నేషనల్ జాతీయ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆసక్తికర విషయాల్ని వెల్లిడించి షాక్ ఇచ్చింది. అంతే కాకుండా -వారణాసి- మూవీపై కూడా తను ఎంత కాన్ఫిడెంట్‌గా ఉందో స్పష్టం చేసింది. -రాజమౌళికి ఉన్న విజన్ ఎవరికీ లేదు. ఆయనతో వర్క్ చేయడం చాలా ఎగ్జైటింగ్‌గా ఉంది. నా కెరీర్‌పై ఈ సినిమా ప్రభావం ఎక్కువగా ఉంటుందని నమ్ముతున్నాను. ఇప్పటి వరకు నేను చేసిన సినిమాలకు ఇది పూర్తిగా విభిన్నమైనది. ఇండియాలో ఉన్న అత్యుత్తమ దర్శకులలో రాజమౌళి ఒకరు. ఆయన విజనే వేరు. ఆయన సృష్టించే కథలు లార్జర్‌దెన్ లైఫ్ కంటే పెద్దవి. -వారణాసి- నా కెరీర్‌లోనే అత్యంత నిర్ణయాత్మక చిత్రంగా నిలిచిపోతుంది. ఈ సినిమా రిలీజ్ కోసం నేను చాలా ఉత్సాహంగా ఎదురు చూస్తున్నాను- అంటూ చెప్పుకొచ్చింది. అంతే కాకుండా డైరెక్టర్ రాజమౌళి దార్శనితపై ప్రశంసల వర్షం కురిపించింది. ప్రస్తుతం ప్రియాంక చెప్పిన మాటల నెట్టింట వైరల్ అవుతున్నాయి.

# అత్యాచార పాత్రలో నటించడం ఈజీ కాదు



తాప్సీ పన్ను ప్రధాన పాత్రలో బాలీవుడ్ దర్శకుడు అనుభవ సిన్హా దర్శకత్వంలో తెరకెక్కిన 'అస్సి' చిత్రంలో అత్యాచార బాధితురాలిగా నటించిన మలయాళ నటి కని కుస్రుతి తన పాత్ర గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. ఫిబ్రవరి 20న ఈ చిత్రం విడుదల కాబోతుండగా.. ఈ సినిమా ప్రమోషన్లలో భాగంగా ఆమె మాట్లాడుతూ.. తాను ఈ చిత్రంలో 'పరిమ' అనే వివాహిత పాత్రలో నటించబోతున్నట్లు తెలిపింది. అత్యాచారానికి గురైన ఒక మహిళ అనుభవించే మానసిక వేదనను వేరొకరు పూర్తిగా అర్థం చేసుకోవడం అనేది చాలా కష్టమైన విషయం. అలాంటి పాత్రలో తాను నటించడం చాలా సవాలుతో కూడుకున్నది. ఒక నటిగా ఆ వేదనకు సాధ్యమైనంత దగ్గరగా వెళ్లడానికి ప్రయత్నించానని, కొన్ని క్షణాల్లో అది నిజంగా తనకే జరుగుతోందా అనేంతగా లీనమయ్యానని కని తెలిపారు. అయితే ఆ ట్రామాలోకి పూర్తిగా వెళ్లడం వల్ల వ్యక్తిగతంగా తనపై ప్రభావం పడుతుందనే ఉద్దేశంతో కొంత దూరం పాటించానని ఆమె వివరించారు. భారతదేశంలో పెరుగుతున్న ఒక మహిళగా ఇలాంటి దాడులు లేదా వేదనల గురించి అవగాహన ఉండటం తనకు సహజమని తెలిపిన కని.. తన సన్నిహితులు కూడా ఇలాంటి పరిస్థితులను ఎదుర్కోవడం వల్ల ఇది మన చుట్టూ ఉండే చేదు వాస్తవమని కని పేర్కొన్నారు. ఈ సినిమా ద్వారా భారతీయ న్యాయ వ్యవస్థలోని క్లిష్టతలను కూడా తాను అర్థం చేసుకున్నానని, కోర్టు విచారణల సమయంలో బాధితులు పాత గాయాలను మళ్లీ తలుచుకుంటూ ఎంత నరకం అనుభవిస్తారో తనకు అర్థమైందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఢిల్లీలో నివసించే పరిమ అనే మహిళ కిడ్నాప్‌కు గురై, సామూహిక అత్యాచారానికి గురైన తర్వాత ఆమె న్యాయం కోసం చేసే పోరాటం చుట్టూ ఈ చిత్ర కథ తిరుగుతుంది. ఈ చిత్రంలో తాప్సీ పన్ను లాయర్‌గా నటించగా, మహమ్మద్ జీషన్ అయ్యూబ్, మనోజ్ పహ్వా, రేవతి తదితరులు కీలక పాత్రలు పోషించారు. దేశంలో రోజుకు సగటున నమోదవుతున్న 80 అత్యాచార కేసులను సూచిస్తూ ఈ చిత్రానికి 'అస్సి' (హిందీలో 80) అని పేరు పెట్టారు.

# మిరాకిల్ షూట్‌లో ఎంటర్ కానున్న హెబ్బా పటేల్

టాలీవుడ్ హాట్ బ్యూటీ హెబ్బా పటేల్ ప్రధాన పాత్రలో నటిస్తున్న లేటెస్ట్ యాక్షన్ 'మిరాకిల్'. 'సత్య గ్యాంగ్', 'రౌటర్ శివ' వంటి చిత్రాలతో దర్శకుడిగా గుర్తింపు తెచ్చుకున్న ప్రభాస్ నిమ్మల ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. ఇప్పటికే రెండు షెడ్యూల్స్ పూర్తి చేసుకున్న ఈ సినిమా, మూడో షెడ్యూల్‌ను ఈనెల 24 నుంచి హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో ప్రారంభించనుంది. ఈ షెడ్యూల్‌లో హెబ్బా పటేల్ షూటింగ్‌లో పాల్గొనబోతున్నట్లు చిత్రబృందం తాజాగా ప్రకటించింది. సైదా ఫ్యామిలీ ఎంటర్టైన్మెంట్ బ్యానర్‌పై రమేష్ ఎగ్గిడి, శ్రీకాంత్ మొగదాసు, చందర్ గౌడ్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. రణధీర్ భీసు హీరోగా నటిస్తున్న ఈ సినిమాలో సీనియర్ హీరోలు శ్రీరామ్, సురేష్ కీలక పాత్రలు పోషించడం విశేషం. ఈ చిత్రం ద్వారా నాయుడు పెంద్ర విలన్‌గా పరిచయమవుతున్నారు. గ్లామర్, యాక్షన్ కలగలిసిన ఈ చిత్రంలో సీనియర్ జర్నలిస్ట్ ధీరజ అప్పాజీ ఫోరెన్సిక్ ఆఫీసర్‌గా నటిస్తున్నారు. దర్శకుడు ప్రభాస్ నిమ్మల స్వయంగా కథ, మాటలు, స్క్రీన్ ప్లే అందించడమే కాకుండా సంగీతాన్ని కూడా సమకూర్చడం ఈ సినిమా ప్రత్యేకత. రవి బస్రూర్ వంటి దిగ్గజాల స్ఫూర్తితో రూపొందుతున్న యాక్షన్ బ్లాక్స్ ఈ సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలుస్తాయని నిర్మాతలు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఆమని, ఝాన్సీ, విజయ్ సూర్య వంటి భారీ తారాగణంతో రూపొందుతున్న ఈ 'మిరాకిల్' బాక్సాఫీస్ వద్ద ఎలాంటి అద్భుతాలు సృష్టిస్తుందో చూడాలి.



# జీహెచ్ఎంసీ విభజనపై రేవంత్ సర్కార్‌కు బండి సంజయ్ సవాల్

## -మంత్రుల అవినీతిపై ఆధారాలు సేకరణలో ఉన్నామని వెల్లడి



హైదరాబాద్, ఫిబ్రవరి 19 (జనతా న్యూస్): రాష్ట్రంలోని కొందరు మంత్రులు విచ్చలవిడిగా అవినీతికి పాల్పడుతున్నారని, వారి అవినీతిపై ఆధారాలు సేకరిస్తున్నామని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వెల్లడించారు. కొందరు ఐఏఎస్ అధికారులు మధ్యవర్తులుగా వ్యవహరిస్తూ మంత్రులకు కమిషన్లు ముట్టజెబుతున్నారని ఆరోపించారు. త్వరలోనే ఈ వ్యవహారాలపై వివరాలు బయటపెడతామని హెచ్చరించారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు సమక్షంలో హైదరాబాద్ నాంపల్లిలోని పార్టీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో కరీంనగర్ 10వ డివిజన్ కార్పొరేటర్ సొగాని కొమరయ్య బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మీడియాతో మాట్లాడారు. జీహెచ్ఎంసీని ప్రజాభిప్రాయ సేకరణ లేకుండా, అఖిలపక్ష సమావేశం నిర్వహించకుండా మూడు కార్పొరేషన్లుగా విభజించడం దుర్మార్గమని మండిపడ్డారు. గ్రేటర్ హైదరాబాద్, సైబరాబాద్, మల్కాజ్‌గిరి కార్పొరేషన్లుగా విభజించడం వెనుక రాజకీయ ఉద్దేశ్యాలున్నాయని ఆరోపించారు. "70 లక్షల జనాభాలో 30 లక్షలకుపైగా ముస్లింలే ఉన్నారు. ఒవైసీ కళ్లల్లో ఆనందం కోసమే ఈ విభజన చేశారని" విమర్శించారు. భాగ్యనగర్ అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం నయాపైసా కేటాయించలేదని, రెండేళ్ల పాలనలో గణనీయమైన పనులు జరగలేదని ఆరోపించారు. రాబోయే జీహెచ్ఎంసీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. "టీపీసీసీ కాదు... తెలంగాణ కరప్షన్-కమీషన్-కలెక్షన్ కాంగ్రెస్‌గా మారింది" అంటూ తీవ్ర విమర్శలు చేశారు. తెలంగాణ రైజింగ్ పేరిట ప్రకటించిన పెట్టుబడుల వివరాలు వెల్లడించాలని డిమాండ్ చేశారు. దావోస్ ఒప్పందాల ద్వారా ఎన్ని పెట్టుబడులు వచ్చాయి? ఎన్ని ఉద్యోగాలు కల్పించారో చెప్పాలని ప్రశ్నించారుమున్సిపల్ ఎన్నికల్లో బీజేపీని అడ్డుకునేందుకు కాంగ్రెస్, బీఆర్ఎస్, మజ్లిస్ పార్టీలు కుట్రలు చేశాయని ఆరోపించారు. అయినప్పటికీ బీజేపీ మేయర్, డిప్యూటీ మేయర్ పదవులను స్వయంగా కైవసం చేసుకుందని అన్నారు. ఇదే స్ఫూర్తితో రాబోయే స్థానిక ఎన్నికల్లో కూడా కాషాయ జెండా ఎగరేస్తామని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కొందరు మంత్రుల అవినీతిపై పూర్తి స్థాయి సమాచారాన్ని సేకరిస్తున్నామని, అవసరమైతే పేర్లతో సహా వెల్లడిస్తామని తెలిపారు. 6 గ్యారంటీలు అమలుపై కూడా ప్రభుత్వం బాధ్యత వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్వరాజ్య స్ఫూర్తికి ప్రతీక ఛత్రపతి శివాజీ మహారాజ్

## మేయర్ కొలగాని శ్రీనివాస్



కరీంనగర్, ఫిబ్రవరి 19 (జనతా న్యూస్): ఛత్రపతి శివాజీ మహారాజ్ "స్వరాజ్యం" అనే మహత్తర ఆశయానికి ప్రాణం పోసి, హిందూ ధర్మానికి వన్నెతెచ్చిన మహావీరుడని కరీంనగర్ మేయర్ కొలగాని శ్రీనివాస్ కొనియాడారు. కరీంనగర్ పట్టణంలోని పద్మనగర్‌లో శివాజీ యువ సమితి ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలకు మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు శివాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. సామాన్య కుటుంబంలో జన్మించిన శివాజీ మహారాజ్ మహా సామ్రాజ్యానికి ఛత్రపతిగా ఎదిగిన తీరు భారత చరిత్రలో చిరస్థాయిగా నిలిచిందని మేయర్ పేర్కొన్నారు. శివాజీ వ్యక్తిత్వ నిర్మాణానికి ఆయన తల్లి జిజాబాయి గొప్ప పునాది వేశారని, ఆమె చూపిన మార్గదర్శకత, వంశపారంపర్య వీరత్వం శివాజీలో ఆత్మగౌరవ జ్వాలను రగిల్చాయని అన్నారు. యుద్ధ తంత్రాలు, సైనిక వ్యూహరచన, పరిపాలనా దక్షతలో ఆయన చూపిన ప్రతిభ విశేషమని తెలిపారు. దుర్భేద్యమైన కోటల నిర్మాణం, గెరిల్లా యుద్ధ తంత్రాలతో శత్రువులను తలదన్నిన శివాజీ "స్వరాజ్యం" అనే మహత్తర లక్ష్యాన్ని సాధించారని పేర్కొన్నారు. 1674లో జరిగిన రాజ్యాభిషేకంతో మరాఠా సామ్రాజ్యం బలపడిందని, మొఘల్ సామ్రాజ్యానికి ధీటుగా నిలిచిన మహావీరుడిగా శివాజీ పేరు చరిత్రలో నిలిచిపోయిందన్నారు. శివాజీ మహారాజ్ కేవలం ఒక రాజు గెలుపుకే ప్రతీక కాదని, భారతీయఆత్మగౌరవానికి ప్రతిరూపమని మేయర్ అన్నారు. శౌర్యం ఖడ్గంలో కాకుండా విలువల్లో ఉంటుందని, నాయకత్వం అధికారంతో కాకుండా ఆత్మగౌరవంతో పుడుతుందని ఆయన జీవితం ద్వారా తెలుసుకోవచ్చన్నారు. స్వేచ్ఛ, స్వరాజ్య పరిపాలనపై శివాజీ చూపిన మార్గం తరువాత తరాలకు స్ఫూర్తినిచ్చిందని పేర్కొన్నారు. కార్యక్రమం అనంతరం మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావులను నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్పొరేటర్ గుంజేటి శివ, శివాజీ యువ సమితి అధ్యక్షుడు శ్రీనివాస్, హరికాంత్, ఆదిత్య కిరణ్, అన్వేష్, మనీ, ప్రమోద్ రావు, సత్తిరెడ్డి, కొమరన్న, అనిల్, సదానందం, శివరాం, లుక్క విజయ్, రాజు, వెల్దండి మురళి సుధాకర్, వెంకటాద్రి, సుభాష్, హరిదాస్ కుమార్, నరసయ్య, మధుసూదన్, పరుశురాం, రాజేశం, ప్రవీణ్, విష్ణు, మహేష్, నరేష్, ధీరజ్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయం..

## కార్పొరేషన్‌ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతాం: మేయర్ కొలగాని శ్రీనివాస్

కరీంనగర్, ఫిబ్రవరి 19 (జనతా న్యూస్): కరీంనగర్ నగర ప్రజలు బీజేపీపై నమ్మకంతో నగరపాలక సంస్థ బాధ్యతలను అప్పగించారని, ఆ నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ బాధ్యతతో పని చేస్తామని మేయర్ కొలగాని శ్రీనివాస్ తెలిపారు. ప్రతి డివిజన్ సమస్యల పరిష్కారం కోసం వారంలో ఒక రోజు సంబంధిత డివిజన్‌లో పర్యటిస్తూ ప్రజల సమస్యలు తెలుసుకుంటానని చెప్పారు. కరీంనగర్ నగరంలోని 66వ డివిజన్‌లో రూ. 13.5 లక్షల వ్యయంతో చేపట్టిన రోడ్లు, డ్రైనేజీ పనులను డిప్యూటీ మేయర్ సునీల్ రావు, కార్పొరేటర్ వంగల పవన్‌లతో కలిసి మేయర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నగర అభివృద్ధి విషయంలో ప్రజల సూచనలు, సలహాలను పరిగణలోకి తీసుకుని ముందుకు సాగుతామని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో కరీంనగర్ నగరాన్ని మరింత అభివృద్ధి దిశగా తీసుకెళ్లే లక్ష్యంతో పనిచేస్తామని తెలిపారు. ముఖ్యంగా మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తూ రోడ్లు, డ్రైనేజీల సమస్యలకు శాశ్వత పరిష్కారం కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. కార్పొరేషన్‌లో విలీనమైన గ్రామాల్లో నెలకొన్న సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి వాటి పరిష్కారానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. నగరంలో చెత్త సేకరణ, పారిశుద్ధ్య పనులు సక్రమంగా నిర్వహించేలా చర్యలు తీసుకుంటామని, రాబోయే వేసవిని దృష్టిలో ఉంచుకుని ఎలాంటి డివిజన్‌కూ తాగునీటి కొరత రాకుండా చూస్తామని మేయర్ తెలిపారు. ప్రజలకు అవసరమైన అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేయడమే తమ లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ సునీల్ రావు, కార్పొరేటర్లు వంగల పవన్, గుగ్గిలపు రమేష్, సోమిడి వేణు ప్రసాద్, బండ రమణారెడ్డి, కె.పి. చంద్ర, శ్రీనివాస్, తాటి ప్రభావతి, కన్న కృష్ణతో పాటు బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆర్థిక సాయం అందజేత



ఎల్లారెడ్డిపేట, ఫిబ్రవరి 19: తోటి మిత్రుడి అకాల మరణం 2009 బ్యాచ్ పోలీస్ కానిస్టేబుళ్లను కలచివేసింది. కష్టాల్లో ఉన్న స్నేహితుడి కుటుంబానికి అండగా నిలిచి తమ మానవత్వాన్ని చాటుకున్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం కంచర్ల గ్రామానికి చెందిన 2009 బ్యాచ్ పోలీస్ కానిస్టేబుల్ దిలీప్ ఇటీవల అకాల మరణం చెందారు. ఆయన మృతితో కుటుంబం తీవ్ర విషాదంలో మునిగిపోయింది. ఈ నేపథ్యంలో గురువారం దిలీప్ నివాసానికి చేరుకున్న తోటి బ్యాచ్‌మేట్లు కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. దిలీప్ పిల్లల చదువులు మరియు కుటుంబ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని 2009 బ్యాచ్ సభ్యులు సేకరించిన రూ. 2 లక్షల ఆర్థిక సహాయాన్ని బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా దిలీప్ కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని బ్యాచ్ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గంపల సతీష్, గొర్రె తిరుపతి, ఆకుల సతీష్, ముజాల కైలాష్, అనిల్, తీగల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# పిల్లలు, గర్భిణీలకు అంగన్వాడీ సేవలు కీలకం: మేయర్ కొలగాని శ్రీనివాస్



కరీంనగర్, ఫిబ్రవరి 19 (జనతా న్యూస్): అంగన్వాడీ కేంద్రాలు సమాజానికి అత్యంత కీలక సేవలు అందిస్తున్నాయని, చిన్నారులు, గర్భిణీలు, పాలిచ్చే తల్లులకు పుష్టికర ఆహారం అందించాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం అంగన్వాడీ వ్యవస్థను ప్రవేశపెట్టిందని కరీంనగర్ మేయర్ కొలగాని శ్రీనివాస్ అన్నారు. గురువారం కోతిరాంపూర్ పరిధిలోని అంగన్వాడీ కేంద్రాల ఐసీడీఎస్ కరీంనగర్ అర్బన్ ప్రాజెక్ట్ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ, ఆరు సంవత్సరాల లోపు పిల్లలు, గర్భిణీలు, బాలింతలకు పౌష్టికాహారం, ముందస్తు విద్య, ఆరోగ్య తనిఖీలు, టీకాలు వంటి అనేక ముఖ్యమైన సేవలు అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందుతున్నాయని తెలిపారు. ఈ సేవల అందించడంలో అంగన్వాడీ టీచర్లు కీలక పాత్ర పోషిస్తున్నారని, గర్భిణీలు, బాలింతలకు అవసరమైన పోషకాహారం, చిన్నారుల ఆరోగ్య అభివృద్ధికి అందించే బాలామృతం, కోడిగుడ్లు వంటి వాటిని సక్రమంగా అందించాల్సిన బాధ్యత అంగన్వాడీ సిబ్బందిపై ఉందన్నారు. పిల్లల ఆరోగ్యం, తల్లుల శ్రేయస్సు అంగన్వాడీ సేవలపై ఆధారపడి ఉంటుందని పేర్కొన్నారు. ప్రత్యేకంగా పేదవారి పిల్లలు, మహిళలకు మెరుగైన సేవలు అందేలా అంగన్వాడీ సిబ్బంది కృషి చేయాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రాలను ప్రజలకు మరింత చేరువ చేసే దిశగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. కార్పొరేటర్లు మాసం గణేష్, పడిశెట్టి వసంత లక్ష్మి భూమయ్య, డీడబ్ల్యూ ఆఫీసర్ సరస్వతి, సీడీపీఓ సబిత, ఐసీడీఎస్ సూపర్వైజర్లు, సిబ్బంది, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

# 24న 'చలో సెక్రటేరియట్'ను విజయవంతం చేయండి

## హుస్నాబాద్ బస్ డిపో ఎదుట ఆర్టీసీ జేఏసీ పోస్టర్ ఆవిష్కరణ

హుస్నాబాద్,జనత న్యూస్: ఆర్టీసీ కార్మికుల దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం కోసం ఈనెల 24న నిర్వహించ తలపెట్టిన 'చలో సెక్రటేరియట్' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆర్టీసీ జేఏసీ నాయకులు పిలుపునిచ్చారు. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ బస్ డిపో ఎదుట గురువారం తెల్లవారుజామున జేఏసీ ఆధ్వర్యంలో ఇందుకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కార్మికుల ఆత్మగౌరవం కాపాడుకోవడానికి, న్యాయమైన హక్కుల సాధన కోసం ప్రతి ఒక్కరూ ఈ సచివాలయ ముట్టడిలో భాగస్వాములు కావాలని కోరారు. ఆర్టీసీని ప్రభుత్వంలో పూర్తిస్థాయిలో విలీనం చేయడంతో పాటు కార్మికులకు తగిన ఉద్యోగ భద్రత కల్పించాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే ఎలక్ట్రిక్ బస్సులను కొనుగోలు చేసి సంస్థకు అందించాలని, అలాగే రిటైర్డ్ ఉద్యోగులకు రావాల్సిన పెండింగ్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని కోరారు. ముఖ్యంగా మహాలక్ష్మి పథకం అమలుకు సంబంధించి ప్రభుత్వం సంస్థకు చెల్లించాల్సిన బకాయిలను తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. మహిళా కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంతో పాటు, అన్ని కేటగిరీల ఉద్యోగులపై ఉన్న పని భారాన్ని తగ్గించాలని విజ్ఞప్తి చేశారు. సంస్థలో ట్రేడ్ యూనియన్లను పునరుద్ధరించి కార్మికుల గొంతుకను వినిపించే అవకాశం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు వి.ఆర్.ఎం. రెడ్డి, సుధాకర్ రెడ్డి, కె.ఎస్. చారి, సురేష్, భాస్కర్, శైలజ, రాజేశ్వరి, సునీత, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.





# యుగపురుషుడు-భూపతి కృష్ణమూర్తి

## ( ఓరుగల్లు ఆణిముత్యం-భూపతి కృష్ణమూర్తి శత జయంతి సందర్భంగా)

వందల ఎకరాల ఆస్తిని తృణప్రాయంగా వదిలి అద్దె ఇంట్లో నివసించిన అరుదైన నిడారంబరత

ప్రజాసేవయే పరమార్ధమని- అర్పించావు నీ సర్వస్వం పదవుల వ్యామోహం లేని పరమ పవిత్ర జీవనం ఖద్దరు చొక్కా వేసిన ఆ తనువు పవిత్ర దేవాలయం సిద్ధాంతం కోసం సర్వం త్యాగం చేసిన ఓ దీశాలి తెలంగాణ గడ్డపై పుట్టిన సిసలైన గాంధేయవాది నీ అడుగుజాడలే మా తరాలకు వెలుగు దారులు బ్రిటిష్ బానిసత్వం నుండి నిజాం అరాచకం వరకు ఆయన పోరాటం ఒక నిరంతర ప్రవాహం.

ఖద్దరు వస్త్రమే నీ కవచం గాంధేయమే నీ శ్వాస

నిస్వార్థ రాజకీయానికి.. నువ్వు ఒక నిలువెత్తు సాక్ష్యానివి! నైజాం గుండెలు అదరగా రజాకార్ల కత్తులు మెరవగా భయం ఎరుగని గుండెతో వరంగల్లు కోటపై మువ్వన్నెల జెండాను ఎగిరేసిన ధీశాలి తుపాకి గుళ్ళకు ఎదురు నిలిచిన అహింస ఆయుధానివి. జైలు గోడల మధ్య నీ నిశ్చయం చెదరలేదు నిరంకుశత్వానికి నీ తల ఎప్పుడు వంగలేదు ఓరుగల్లు మట్టిలో వీరత్వాన్ని రంగరించిన

ఒక ధ్రువతారవు మా గుండెల్లో చిరస్తాయిగా నిలిచావు తెలంగాణే శ్వాసగా- పోరాటమే భాసగా

తొలి ఉద్యమ దశ కెరటమై

మలి సమరంలో మార్గదర్శివై నిలిచావు వయస్సు మళ్ళీనా- నీ ఆశయం కోసం పోరాడావు

నువ్వు నడచిన దారి సత్యానికి చిరునామా నువ్వు పలికిన మాట- తెలంగాణ ఆత్మగౌరవ గీతం

ప్రత్యేక తెలంగాణే- నీ అంతిమ లక్ష్యం

రాజకీయాల కోసం కాదు- రాష్ట్ర అస్తిత్వం కోసం పోరాడి గెలిచిన భూపతి సింహమా!

రాష్ట్ర కల నెరవేరే వరకు విశ్రమించని యోధుడు

తెలంగాణ చరిత్రలో చెరగని ముద్ర వేసిన ఓ మహనీయుడు స్వరాష్ట్ర కల- నెరవేరిన వేళ శాశ్వత నిద్రలోకి జారుకున్నావు తెలంగాణ చరిత్రపుటల్లో గాంధీగా నిలిచావు.

డాక్టర్ జంధ్యం మధుకర్
విశ్రాంత ఉపన్యాసకులు
9912127591



# 10వ తరగతి విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి: జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్, ఫిబ్రవరి 19 (జనతా న్యూస్): వచ్చే నెల 14 నుండి పదో తరగతి పరీక్షలు ప్రారంభం కానున్న నేపథ్యంలో విద్యార్థుల సన్నద్ధతపై ఉపాధ్యాయులు, ప్రత్యేక అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు. పదో తరగతి పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో విద్యార్థుల సిద్ధతపై మండల విద్యాధికారులు, ప్రత్యేక అధికారులతో కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రానున్న నెల రోజులు పదో తరగతి విద్యార్థులకు అత్యంత కీలకమని తెలిపారు. ప్రతి వారం ప్రత్యేక అధికారులు తమకు కేటాయించిన పాఠశాలలను తప్పనిసరిగా సందర్శించి విద్యార్థుల పురోగతిపై దృష్టి పెట్టాలని సూచించారు. ఈ నెల రోజులపాటు ఉపాధ్యాయులు, విద్యాశాఖ సిబ్బందికి సెలవులు రద్దు చేయాలని, అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని పేర్కొన్నారు. పదో తరగతి విద్యార్థులు ప్రత్యేక తరగతులకు తప్పనిసరిగా హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని, గైర్హాజరు కాకుండా పర్యవేక్షించాలని ఆదేశించారు. హాస్టళ్లలో ఉన్న విద్యార్థులను అత్యవసర పరిస్థితులు తప్ప ఇంటికి వెళ్లేందుకు అనుమతించవద్దని తెలిపారు. ప్రత్యేక తరగతులతో పాటు విద్యార్థులకు అల్పాహారం అందిస్తూ పకడ్బందీగా బోధన కొనసాగించాలని సూచించారు. అడిషనల్ కలెక్టర్, జిల్లా విద్యాధికారి అశ్విని తానాజీ వాకడే మాట్లాడుతూ విద్యాశాఖ మార్గదర్శకాల ప్రకారం 10వ తరగతి పరీక్షలకు విద్యార్థులను సిద్ధం చేసే ప్రక్రియను ప్రత్యేక అధికారులు పర్యవేక్షించాలని అన్నారు. ఇప్పటికే రెండు



మోడల్ పరీక్షలు నిర్వహించామని, వాటి ఫలితాల ఆధారంగా వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి నూరు శాతం ఫలితాలు సాధించేలా కృషి చేయాలని విద్యాధికారులను ఆదేశించారు.

### పీఎం శ్రీ పాఠశాలల పెండింగ్ బిల్లులపై సమీక్ష

జిల్లాలో పీఎం శ్రీ పథకం కింద ఎంపికైన పాఠశాలల్లో పెండింగ్ బిల్లుల అంశంపై కూడా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. వేతన బిల్లులు మినహా మిగిలిన అన్ని చెల్లింపులను వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. సబ్ ట్రెజరీ అధికారులు ప్రధానోపాధ్యాయులు సమర్పించిన బిల్లులను వెంటనే ఆడిట్ చేసి ఆమోదానికి పంపించాలని తెలిపారు. వివిధ పాఠశాలల్లో వాననీటి సంరక్షణ గుంతల నిర్మాణాన్ని వేగవంతం చేసి పూర్తి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఆర్డీవోలు మహేశ్వర్, రమేష్ బాబు, విద్యాశాఖ కోఆర్డినేటర్లు అశోక్ రెడ్డి, మిల్కూరి శ్రీనివాస్, ఆంజనేయులు, పాఠశాలల ప్రత్యేక అధికారులు, మండల విద్యాధికారులు పాల్గొన్నారు.

# రైతు రిజిస్ట్రేషన్ నూరు శాతం పూర్తి చేయాలి: జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్, ఫిబ్రవరి 19: వివిధ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను రైతులు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకునేలా రైతు రిజిస్ట్రేషన్‌ను నూరు శాతం పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి వ్యవసాయ విస్తరణ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన వ్యవసాయ శాఖ సమీక్ష సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, తమ పరిధిలోని ప్రతి రైతు ఫార్మర్ రిజిస్ట్రీలో నమోదు అయ్యేలా వ్యవసాయ విస్తరణ అధికారులు కృషి చేయాలని సూచించారు. వ్యవసాయ అధికారుల వద్ద మాత్రమే కాకుండా మీ సేవా కేంద్రాల్లో కూడా రూ.15 రుసుముతో రైతు రిజిస్ట్రేషన్ పూర్తవుతుందనే విషయంపై రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. యూరియా బుకింగ్ యాప్‌పై రైతులకు విస్తృత ప్రచారం చేయాలని, మొబైల్ ఫోన్ లేని రైతులు రిటేలర్ వద్ద కూడా నమోదు చేసుకుని యూరియా పొందవచ్చనే విషయాన్ని తెలియజేయాలని సూచించారు. యాప్ వినియోగంలో ఎదురయ్యే సమస్యలను సమయానికి నివేదిస్తూ పర్యవేక్షణ కొనసాగించాలని ఆదేశించారు. రైతు బీమా పథకానికి సంబంధించి పెండింగ్‌లో ఉన్న క్లైములను త్వరితగతిన పరిష్కరించాలని, పీఎం కిసాన్ సమ్మాన్ నిధి పథకానికి



సంబంధించిన ప్రతి రైతు ఈ-కేవైసీ పూర్తి చేయాలని తెలిపారు. అలాగే పీఎం శ్రీ పాఠశాలల్లో విద్యార్థుల అవగాహన కోసం చేపడుతున్న మట్టి నాణ్యత పరీక్షలను ప్రతి ఒక్క రైతుతో చేయించాలన్నారు.

ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి, ఏడీఏ మహేష్, మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు పాల్గొన్నారు.

# కోరుట్ల పట్టణాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తాం

### మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర గౌడ్



కోరుట్ల,జనతా న్యూస్ : జగిత్యాల జిల్లా కోరుట్ల మున్సిపాలిటీ అన్ని విధాల అభివృద్ధి చేస్తానని కోరుట్ల మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత- గంగాధర్ గౌడ్ అన్నారు.గురువారం పట్టణంలోని 16వ వార్డులో తాజా మాజీ కౌన్సిలర్ బలిజ పద్మ,16 వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బలిజ రాజారెడ్డి ఆధ్వర్యంలో చైర్ పర్సన్ దంపతులను, వైస్ చైర్మన్ షహీద్ ఉల్ అహద్ ను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగారావు ,రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు జువ్వాడి కృష్ణారావు, సహకారంతో కోరుట్ల మున్సిపాలిటీ అన్ని విధాల అభివృద్ధి చేస్తామని తెలిపారు.పట్టణములోని ప్రతి వార్డు లోని సమస్యలను తెలుసుకొని నిధులు మంజూరు చేయించి అభివృద్ధి చేయిస్తానని వారన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరికి రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రతి సంక్షేమ ఫలం అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారం దిశగా తాము పని చేస్తామని తమపై నమ్మకంతో పదవులు అందించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. మున్సిపల్ వైస్ చైర్మన్ సాహిద్, మూడో వార్డు కౌన్సిలర్ మోర్తాడ్ లక్ష్మీనారాయణ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సంఘ రాష్ట్ర నాయకులు ఉయ్యాల నరసయ్య, మాజీ కౌన్సిలర్ చిట్యాల లక్ష్మణ్, మైస ఆనంద్, డాక్టర్ అబ్దుల్లా, గురువంతుల సత్తయ్య, ఉయ్యాల శేఖర్ ,కండ్లే మైకల్, బలిజ శివప్రసాద్, నజీముద్దీన్, అయూబ్, రాజు వీర్, తిరుపతి, రవి ,శేఖర్, మైస రాజేష్, బలిజ సంతోష్ కుమార్, ఉయ్యాల మాదేశ్, మైస నవీన్, నరేందర్, వార్డు ఆఫీసర్ జగదీశ్వర్ ,ఆర్పి పావని, వార్డు ప్రజలు తదితరులు ఉన్నారు.

# బెజ్జంకిలో ఘనంగా ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు





బెజ్జంకి, ఫిబ్రవరి 19: సిద్ధిపేట జిల్లా బెజ్జంకి మండలం పాపయ్యపల్లిలో ఆర్య సంక్షేమం ఆధ్వర్యంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ 396వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఉదయం నుంచే గ్రామం పండుగ వాతావరణంతో కళకళలాడింది. కార్యక్రమంలో భాగంగా శివాజీ మహారాజ్ చిత్రపటానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామ ప్రధాన వీధుల గుండా భారీ శోభయాత్ర చేపట్టారు. ఈ ఊరేగింపులో యువత, మహిళలు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని దేశభక్తి నినాదాలతో కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ప్రజా ప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం, ధర్మ పరిరక్షణ కోసం శివాజీ మహారాజ్ చేసిన త్యాగాలు, పరాక్రమం తరతరాలకు స్ఫూర్తిదాయకమని కొనియాడారు. మరాఠా సామ్రాజ్య స్థాపకుడైన శివాజీ మహారాజ్ జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శమని, అన్ని కులమతాల పట్ల సామరస్యంతో వ్యవహరించిన గొప్ప నాయకుడని పేర్కొన్నారు. శివాజీ మహారాజ్ ఆశయాలను యువత ఆచరణలో పెట్టి సమాజాభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ తన్నీరు శరత్‌రావు, బెజ్జంకి సర్పంచ్ పెద్దన్న, మహిపాల్ రెడ్డి, నర్సయ్య, మహేందర్, యువకులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ పదవికి రాజీనామా చేసి ఎన్నికలకు రండి

### బండి సంజయ్‌కు పొన్నం అనిల్ కుమార్ సవాల్



కరీంనగర్, ఫిబ్రవరి 19 (జనతా న్యూస్): కేంద్రమంత్రి బండి సంజయ్ తన ఎంపీ పదవికి రాజీనామా చేసి ప్రజాక్షేత్రంలో ఎన్నికలకు రావాలని, ఎవరి బలం ఏంటో ప్రజల ముందే తేల్చుకుందామని మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్ సవాల్ విసిరారు. గురువారం జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, బీజేపీ పార్టీ మాయ మాటలతో మేయర్ పీఠం దక్కించుకుందని ఆరోపించారు. గద్దెనెక్కడం కాదు, నగరాన్ని అభివృద్ధి చేయడమే ముఖ్యమని, నగరాన్ని శాంతియుతంగా ఉంచేందుకు కృషి చేయాలని సూచించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మరియు మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ ఆధ్వర్యంలో నగరం గణనీయంగా అభివృద్ధి చెందిందని పేర్కొన్నారు. ఈ అంశంపై ఎవరితోనైనా చర్చకు సిద్ధమని తెలిపారు. ఇటీవల జరిగిన వ్యాఖ్యలపై స్పందిస్తూ, గుగ్గిళ్ల రమేష్ గంగుల కమలాకర్‌పై చేసిన విమర్శలను ఖండించారు. వ్యక్తిగత విమర్శలు చేయడం సమంజసం కాదని అన్నారు. రాజకీయాల్లో వ్యక్తిగత ఆరోపణల కంటే ప్రజా సమస్యలపై చర్చ జరగాలని సూచించారు. బండి సంజయ్ ఎంపీ పదవికి రాజీనామా చేసి ఎన్నికల రంగంలోకి వస్తే, తమ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ కూడా రాజీనామా చేసి పోటీకి సిద్ధమవుతారని తెలిపారు. ప్రజాక్షేత్రంలో ఎవరు గెలుస్తారో తేల్చుకుందామని సవాల్ విసిరారు. బీజేపీ పాలకవర్గం ఏర్పడిన వెంటనే ఉద్రిక్తతలకు దారితీసే వ్యాఖ్యలు చేయడం సరైంది కాదని, నగరాభివృద్ధిపై నిర్మాణాత్మక చర్చ జరగాలని అన్నారు. కరీంనగర్ నగర అభివృద్ధి కుంటుపడితే బీఆర్ఎస్ పార్టీ తరపున పోరాటం కొనసాగిస్తామని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ కరీంనగర్‌లో బలహీనమైందని, బీజేపీ అబద్ధపు హామీలతో గెలిచిందని విమర్శించారు. నగర అభివృద్ధి విషయంలో ఎప్పటికప్పుడు ప్రశ్నించే గొంతుకగా గంగుల కమలాకర్ ప్రజల మధ్య ఉంటారని పేర్కొన్నారు. ఈ సమావేశంలో పొన్నం అనిల్ కుమార్ గౌడ్‌తో పాటు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రెడ్డవేణి మధు, శాతవాహన యూనివర్సిటీ బీఆర్ఎస్వీ అధ్యక్షులు చుక్క శ్రీనివాస్, ఆరే రవి గౌడ్, మీర్ షౌకత్ అలీ, దీకొండ కులదీప్ వర్మ, బొంకూరి మోహన్, గంగాధర చందు, బొనకుర్తి సాయి, వడ్లకొండ పర్శరాం, గుర్రం మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# తోటపల్లిలో అభివృద్ధి పనులకు శ్రీకారం



హుస్నాబాద్,జనత న్యూస్: మండలంలోని తోటపల్లి గ్రామంలో గురువారం పలు అభివృద్ధి పనులకు వైభవంగా భూమిపూజ నిర్వహించారు. గ్రామ సర్పంచ్ బంక లక్ష్మీ చందు పనులకు శాస్త్రోక్తంగా పూజలు చేసి, పాఠశాల ప్రహరీ గోడ, కల్వర్టుల నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న హుస్నాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బంక చందు మాట్లాడుతూ... రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాల మేరకు నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో మౌలిక వసతుల కల్పనే ధ్యేయంగా ముందుకు సాగుతున్నట్లు పేర్కొన్నారు.ప్రజాపాలనలో భాగంగా ఉపాధి హామీ మరియు డి.ఎం.ఎఫ్.టి నిధులతో వి.ఓ భవనాలు, అంగన్‌వాడీ కేంద్రాలకు రక్షణ గోడలు, పాఠశాల ప్రహరీ గోడలతో పాటు అవసరమైన చోట కల్వర్టుల నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. గ్రామాల్లో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడమే తమ ప్రభుత్వ లక్ష్యమని వివరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ స్పోర్ట్స్ కమిటీ ఇన్‌ఛార్జ్ వెన్నరాజు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు గాంధీ, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు పంపర సంపత్, పంచాయతీ కార్యదర్శి మహేందర్, మానుక రాజ్‌కుమార్, వార్డు సభ్యులు కొంగరి సరూప మల్లేష్, బొంగోని రేణుక రమేష్, దొంతరవేణి మమత, మండల యూత్ కాంగ్రెస్ నాయకులు వెన్న మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

# హుస్నాబాద్ మున్సిపాలిటీలో 'నక్ష' పథకంపై గ్రామసభ

### పైలట్ ప్రాజెక్టుగా హుస్నాబాద్



హుస్నాబాద్,జనత న్యూస్: పట్టణ ప్రాంతాల్లో భూ రికార్డుల ఆధునీకరణే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'నక్ష' పథకంపై గురువారం హుస్నాబాద్ పురపాలక కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్ పర్సన్ దండి లక్ష్మి, ఉపాధ్యక్షురాలు పద్మ చిత్తారి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ దండి లక్ష్మి మాట్లాడుతూ... పట్టణ ప్రాంతాల్లో నివసించే ప్రజల ఆస్తులకు సంబంధించి స్పష్టమైన సరిహద్దులను నిర్ణయించి, వివాదాలకు తావులేకుండా చేసేందుకే ఈ నూతన సర్వేను చేపట్టినట్లు తెలిపారు.అధునాతన డ్రోన్ల సాయంతో ఆకాశ మార్గంలో భూములను కొలిచి, ఖచ్చితమైన పటాలను రూపొందిస్తారని వివరించారు. ఈ ప్రక్రియ వల్ల భూ యజమానులకు తమ ఆస్తిపై పూర్తి స్థాయి భరోసా లభిస్తుందని, భవిష్యత్తులో ఆస్తి కార్డుల ద్వారా బ్యాంకుల నుండి రుణాలు పొందడం కూడా సులభతరమవుతుందని ఆమె పేర్కొన్నారు.జిల్లా సర్వే అధికారి సుదర్శన్ మాట్లాడుతూ... దేశవ్యాప్తంగా ఎంపిక చేసిన కొన్ని పురపాలక సంఘాల్లో ఈ పైలట్ ప్రాజెక్టును అమలు చేస్తున్నారని, ఇందులో భాగంగానే హుస్నాబాద్‌లో సర్వే చేపడుతున్నట్లు తెలిపారు. దీని ద్వారా ప్రతి ఇంటికి సంబంధించిన హద్దులు డిజిటల్ రూపంలో భద్రపరచబడతాయని, దీనివల్ల భూ తగాదాలు గణనీయంగా తగ్గుతాయని స్పష్టం చేశారు. పురపాలక సంఘాలకు ఆస్తి పన్ను లెక్కింపులో కూడా ఈ సర్వే ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ప్రజలందరూ తమ ఆస్తి వివరాలను నమోదు చేసుకునేందుకు సర్వే బృందాలకు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉప సర్వే అధికారి బాలయ్య, మండల సర్వే అధికారి లక్ష్మీనారాయణ, వివిధ వార్డుల కౌన్సిలర్ సభ్యులు, పురపాలక సిబ్బంది పాల్గొన్నారు.

EDITED, PRINTED PUBLISHED AND OWNED BY YAMSANI SHIVA KUMAR, PRINTED AT SRI BALAJI PRINTING PRESS, H.NO : 4-4-85, KARIMNAGAR-504001 DISTRICT TELANGANA PUBLISHED AT H.NO:6-2-7A, HANMANWADA, JAGITYAL, VIL & MDL.DIST.KARIMNAGAR 506327 EDITOR : YAMSANI SHIVA KUMAR RNI NO: TELTEL/2014/55206, CELL NO: 79-89867251 Email: janathadaily@gmail.com